RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:50 SATURDAY,JULY 18,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :50 శనివారం, జూలై 18, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఏపీలో బయటపడ్డ మరో బంగారు గని..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్వరాంధ్రగా మారుతోంది. మరో బంగారు గని వెలుగులోకి వచ్చింది. రాయలసీమ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద స్వర్ణ హబ్‌గా మార్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇప్పటికే కర్నూలు జిల్లా జొన్నగిరిలో భారతదేశపు మొట్టమొదటి భారీ ప్రైవేట్ బంగారు గనిలో ఉత్పత్తి ప్రారంభమైంది. తాజాగా చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో బంగారు నిక్షేపాల అన్వేషణ, వేలం ప్రక్రియ వేగవంతం చేసింది. ఆంధ్రప్రదేశ్ స్వరాంధ్రగా మారుతోంది. మరో బంగారు గని వెలుగులోకి వచ్చింది. రాయలసీమ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద స్వర్ణ హబ్‌గా మార్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇప్పటికే కర్నూలు జిల్లా జొన్నగిరిలో భారతదేశపు మొట్టమొదటి భారీ ప్రైవేట్ బంగారు గనిలో ఉత్పత్తి ప్రారంభమైంది. మిగతా12లో

## అమెరికా దాడులు చేస్తోంది..

## తక్కువ విద్యుత్ వాడండి..!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**




అమెరికా- ఇరాన్ పరస్పర దాడులతో పశ్చిమాసియా ప్రాంతం భగ్గుమంటోంది. తమ విద్యుత్ మౌలిక సదుపాయాలపై అమెరికా దాడులు చేసినట్లు ఇరాన్ ధృవీకరించింది. విద్యుత్ తక్కువగా వాడాలని దేశ పౌరులను కోరింది. విద్యుత్ మౌలిక సదుపాయాలపై అమెరికా దాడులు చేసినట్లు ఇరాన్ అంగీకరించడం ఇదే తొలిసారి. ముఖ్యంగా దాడుల తీవ్రత అధికంగా ఉన్న దక్షిణ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరాన్ ప్రభుత్వం కోరింది.




## ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్

### నగదు రహిత వైద్య సేవల ప్రారంభం..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీజునూ పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు, EHCT ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్ధిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం మిగతా2లో



## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

### సీనియర్ నాయకులు శ్రీరామనేని నాగేశ్వరరావు

-విజ్ఞాన వేత పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్ చుక్ కు సంఘీభావం గా...
-మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన సీనియర్ నాయకులు శ్రీరామనేని నాగేశ్వరరావు....

**మధిర, తెలంగాణ పత్రిక;జులై 17:** దేశంలో విద్యార్థుల భవిష్యత్తు కొరకు నీటి పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులు సరి చేయాలని, పరీక్ష నిర్వహణలో నిజాయితీ ఉండాలని, 20 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న విజ్ఞాన వేత పర్యావరణ కార్యకర్త సోనమ్ 12లో

## ముగిసిన క్యాబినెట్ సమావేశం

•క్యాబినెట్ కీలక నిర్ణయాలు.. •ధరణిపై సిట్ వేయాలని నిర్ణయం.. •సిట్ ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు..


తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ సమావేశం



2




## పార్లమెంట్‌లో 'వందేమాతరం' బిల్లు..



### అవమానిస్తే మూడేళ్ల జైలు శిక్షకు ప్రతిపాదన.!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. వాటిలో అత్యంత చర్చనీయాంశంగా మారిన 'జాతీయ గౌరవానికి అవమానాల మిగతా2లో



## ఓటర్ల జాబితా సవరణ

### తెలంగాణలో 60 శాతం డిజిటలైజేషన్ పూర్తి

•తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ వేగవంతం •రాష్ట్రవ్యాప్తంగా 60 శాతం డిజిటలైజేషన్ పూర్తయినట్టు వెల్లడి •గ్రామీణ ప్రాంతాల్లో 80, పట్టణాల్లో 45 శాతం పురోగతి •సంగారెడ్డి జిల్లాలో క్షేత్రస్థాయిలో సమీక్షించిన ఎన్నికల కమిషనర్ •గడువు పొడిగింపును దృష్టిలో ఉంచుకోవాలని అధికారులకు ఆదేశం

2

బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు షరతులతో

## హైకోర్టు గ్రీన్ సిగ్నల్




•రేపటి బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు హైకోర్టు అనుమతి •శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ •పోలీసులు అనుమతి నిరాకరించడంతో కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్ •శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా నిర్వహించుకోవాలని స్పష్టమైన షరతులు

## హైదరాబాద్‌లో దారుణం..

### మైనర్‌తో అసభ్య ప్రవర్తన..



2

•మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి
•సీసీటీవీలో చూసి దాడి చేసిన స్థానికులు, కుటుంబసభ్యులు
•ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిందితుడి మృతి
•దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసిన పోలీసులు

## న్యాయవాదుల సంక్షేమానికి తెలంగాణ భేష్

### సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ప్రశంసలు..



**తెలంగాణ పత్రిక; :** న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ప్రశంసించారు. న్యాయవాదుల సంక్షేమ నిధిని రూ.100 కోట్లతో ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్ మిగతా2లో

## డ్రగ్స్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కుమారుడు.. పాజిటివ్‌గా నిర్ధారణ

-డ్రగ్స్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కుమారుడి విచారణ
-గంజాయి వాడినట్లు పరీక్షలో తేలిందన్న పోలీసులు
-ఈ వార్తలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్సీ వెంకట్రామ్ రెడ్డి
-ఎన్డీపీఎస్ యాక్ట్ కింద నోటీసులు

2



# ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్..

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీజునూ పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు, జుఎజు ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్ధిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు. ప్రీ-ఆథరైజేషన్ నుంచి క్లెయిమ్ సెటిల్‌మెంట్ వరకు ప్రక్రియ మొత్తం పూర్తిగా డిజిటల్ విధానంలో కొనసాగనుంది. ఉద్యోగులు, పెన్షనర్ల భాగస్వామ్యంతో జుఎజు ట్రస్ట్ ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌కు సమానంగా ప్రభుత్వం కూడా వాటా ఇవ్వనుంది. దీని అమలు కోసం రాష్ట్రంలో ప్రస్తుతం 12 వెల్‌నెస్ సెంటర్లు ఉండగా.. త్వరలో మరో 24 వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఇకపై ప్రతి వెల్‌నెస్ సెంటర్‌ను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రితో అనుసంధానం చేయనున్నారు. దీని ద్వారా నాణ్యమైన, పారదర్శక, సుస్థిర వైద్య సేవలను ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసినట్లైంది.

## బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు షరతులతో హైకోర్టు గ్రీన్ సిగ్నల్

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శనివారం హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన 'యువ సంగ్రామ సభ'కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న ఈ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, బీఆర్ఎస్ శుక్రవారం హైకోర్టును ఆశ్రయించింది. లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సభ నిర్వహించాలని స్పష్టం చేస్తూ అనుమతించింది. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ సభను నిర్వహిస్తోంది. ముఖ్యంగా ప్రియాంక గాంధీ ప్రకటించిన 'యూత్ డిక్లరేషన్' అమలు, నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం వంటి అంశాలను ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. కోర్టులో విచారణ సందర్భంగా, ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం శాంతిభద్రతల సమస్యలు తలెత్తవచ్చని, పార్కింగ్ సౌకర్యం కూడా సరిగా లేదని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం, 17 రోజుల క్రితమే దరఖాస్తు చేసుకున్నా ఎందుకు నిర్ణయం తీసుకోలేదని అధికారులను ప్రశ్నించింది. చివరికు, రోడ్లను దిగ్బంధించడం లేదా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకుండా సభను శాంతియుతంగా నిర్వహించాలని బీఆర్ఎస్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# ముగిసిన క్యాబినెట్ సమావేశం..

హైదరాబాద్: తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో పలు అంశాలపై మంత్రులు చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ధరణి, నీటిపారుదల ప్రాజెక్టులు, బుల్లెట్ ట్రైన్, డిగ్రీ కళాశాలల్లో పోస్టుల భర్తీ, ఇందిరమ్మ ఇళ్లు, గ్రామ పంచాయతీల ఆదాయం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. రిఈ సమావేశంలో దేవాదుల, చిన్న కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల అంచనా వ్యయాలను పెంచాలని క్యాబినెట్ నిర్ణయించింది. అలాగే జగిత్యాల జిల్లాలోని డిగ్రీ కళాశాలలో పలు పోస్టుల భర్తీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరులో ఇందిరమ్మ ఇళ్ల కోసం భూమి కేటాయింపునకు క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పునూ మంత్రివర్గం ఆమోదించింది. తెలంగాణ పంచాయతీ రాజ్-2018 చట్ట సవరణకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రామ పంచాయతీల సొంత ఆదాయం ట్రెజరీలో కాకుండా ఇకపై నేరుగా జీపీ బ్యాంకు ఖాతాలోనే జమయ్యేలా 70(3) సెక్షన్ సవరణకు పచ్చజెండా ఊపింది. ఈ మేరకు త్వరలో ఆర్డినెన్స్ జారీ చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా ధరణి పోర్టల్ అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. ధరణి ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జరిగిన అక్రమాలపై సిట్ ద్వారా దర్యాప్తు చేయించాలని తీర్మానించింది.

**సిట్ ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు..**

మరోవైపు, మంత్రిమండలి నిర్ణయంతో సిట్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. సిట్ ద్వారా భూ రికార్డుల మార్పులు, అక్రమ మ్యుటేషన్లపై విచారణ చేపట్టాలని భావిస్తోంది. ప్రభుత్వ, అసైన్డ్, వక్ఫ్, దేవాదాయ భూముల లావాదేవీలపైనా ప్రత్యేక దృష్టి సారించనుంది. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అవసరమైతే మాజీ అధికారులు, బాధ్యులకు నోటీసులు జారీ చేయాలని భావిస్తోంది. సాంకేతిక అంశాలపై నిపుణుల సహకారంతో దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించింది. ధరణి ద్వారా జరిగిన భూ వివాదాలన్నింటిపైనా వివరాల సేకరణకు కసరత్తు చేస్తోంది. అక్రమంగా లబ్ధి పొందిన వారిపై కేసులు నమోదు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు, సంబంధిత పత్రాల పరిశీలనను ప్రారంభించాలని తీర్మానించింది. ఈ మేరకు సిట్ ద్వారా ధరణి అక్రమాలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది.

## ఓటర్ల జాబితా సవరణ: తెలంగాణలో 60 శాతం డిజిటలైజేషన్ పూర్తి

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఇప్పటివరకు 60 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం పూర్తి కాగా, పట్టణ ప్రాంతాల్లో 45 శాతం మేర పురోగతి సాధించిందని ఆయన తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని సుల్తాన్‌పూర్, ఐలాపూర్, పటాన్‌చెరు ప్రాంతాల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న ప్రత్యేక సవరణ క్యాంపులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సవరణ ప్రక్రియ జరుగుతున్న తీరును బీఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. శిబిరాల వద్ద ఉన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ మాట్లాడారు. వారికి పార్టీలు తరఫున గుర్తింపు కార్డులు జారీ అయ్యాయా అన్న అంశంపై ఆరా తీశారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు, బీఎల్ఓల సమన్వయంతో ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. పొడిగించిన గడువును దృష్టిలో ఉంచుకుని సవరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలు అందుబాటులో లేని పక్షంలో, వాటిని వెంటనే సూపర్ వైజర్ల నుంచి సేకరించాలని ఆయన ఆదేశించారు.

# పార్లమెంట్‌లో 'వందేమాతరం' బిల్లు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. వాటిలో అత్యంత చర్చనీయాం శంగా మారిన 'జాతీయ గౌరవానికి అవమానాల నివారణ (సవరణ) బిల్లు, 2026' కూడా ఒకటిగా పేర్కొంటున్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే, 'వందేమాతరం' గీతాన్ని అవమానించడం, ఆలపించడాన్ని, వాయించడాన్ని ఉద్దేశపూర్వ కంగా అడ్డుకోవడం శిక్షార్హమైన నేరంగా పరిగణించే అవకాశం ఉంది.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవు తున్నట్లు సమాచారం. వాటిలో అత్యంత చర్చనీయాంశంగా మారిన 'జాతీయ గౌరవానికి అవమానాల నివారణ (సవరణ) బిల్లు, 2026' కూడా ఒకటిగా పేర్కొంటున్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే, 'వందేమాతరం' గీతాన్ని అవమానించడం, ఆలపించడాన్ని, వాయిం చడాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం శిక్షార్హమైన నేరంగా పరిగణించే అవకాశం ఉంది. ప్రతిపాదిత బిల్లు ప్రకారం, ప్రస్తుతం జాతీయ గీతం 'జనగణమన'కు ఉన్న చట్టపరమైన రక్షణ తరహాలోనే 'వందేమాతరం'కు కూడా రక్షణ కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. నేరం రుజువైతే గరిష్టంగా మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రవేశపెట్టే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభుత్వ కార్యక్రమాల్లో వందేమాతరం గీతాన్ని ఆలపించడం, వాయించడం సంబంధించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ చేసిన నేపథ్యంలో, ఇప్పుడు దీనికి చట్టబద్ధత కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లుతో పాటు ఆదాయపు పన్ను సవరణలు, న్యాయవ్యవ స్థకు సంబంధించిన పలు కీలక బిల్లులను కూడా ప్రభుత్వం తీసుకురానున్నట్లు సమాచారంఈ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం లభిస్తే, జాతీయ పతాకం, జాతీయ గీతం, రాజ్యాంగం వంటి ఇతర జాతీయ చిహ్నాలకు ఉన్న చట్టపరమైన రక్షణ మాదిరిగానే 'వందేమాతరం'కు కూడా ప్రత్యేక రక్షణ లభించే అవకాశం ఉంది. అయితే, బిల్లు అధికారికంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన తర్వా తే తుది నిబంధనలు, శిక్షలపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ ప్రతిపాదన రాజకీయంగా, న్యాయపరంగా విస్తృత చర్చకు దారితీసే అంశంగా మారే కనిపిస్తున్నాయి

## హైదరాబాద్‌లో దారుణం.. మైనర్‌తో అసభ్య ప్రవర్తన..

హైదరాబాద్‌లోని కుల్సుంపురలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడన్న ఆరోపణలతో స్థానికులు దాడి చేయడంతో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. కుల్సుంపుర పోలీస్ స్టేషన్ పరిధిలోని డబుల్ బెడ్రూం సముదాయంలో నివాసముండే అబ్దుల్ అజీజ్ అనే వ్యక్తి, నిలోఫర్ ఆసుపత్రి వద్ద టీ అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. అదే ప్రాంతంలో నివసించే 9 ఏళ్ల బాలిక పట్ల ఇటీవల అతను అనుచితంగా ప్రవర్తించాడు. బాలికకు ముద్దులు పెట్టి, ఆమె ప్రైవేట్ భాగాలను తాకినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ కావడంతో అది చూసిన బాలిక కుటుంబసభ్యులు, స్థానికులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఆవేశంతో అజీజ్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నిన్న రాత్రి అజీజ్ మృతిచెందాడు. ఈ ఘటనపై కుల్సుంపుర పోలీసులు కేసు నమోదు చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడికి పాల్పడిన వారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## న్యాయవాదుల సంక్షేమానికి తెలంగాణ భేష్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న న్యాయవాదుల సంక్షేమ పథకాల వివరాలను సీజేఐ ధర్మాసనానికి అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వం అఫిడవిట్‌లో పేర్కొంది. కెనరా బ్యాంకులో రూ.100 కోట్ల శాశ్వత కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేశామని, దీనిపై వచ్చే వడ్డీ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపింది. అలాగే 2022 నుంచి 2026 వరకు న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్‌కు అదనంగా రూ.7 కోట్ల నిధులను కేటాయించినట్లు వెల్లడించింది. రాష్ట్రంలో సుమారు 50 వేల మంది న్యాయవాదుల కుటుంబాలకు ఉచిత ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించింది. ప్రతి న్యాయవాది కుటుంబానికి రూ.2లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం అందిస్తున్నామని ప్రభుత్వం పేర్కొంది. అలాగే ప్రమాదవశాత్తు న్యాయవాది మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ.10 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా అమలు చేస్తున్నట్లు తెలిపింది. ఈ బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే పూర్తిగా భరిస్తోందని, దేశంలో న్యాయవాదుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందని అఫిడవిట్‌లో పేర్కొంది. కాగా, మహిళా న్యాయవాదులకు కోర్టుల్లో కనీస సదుపాయాలు కల్పించే అంశంపై సమీక్ష నిర్వహించి నివేదిక సమర్పించాలని అడ్వకేట్ జనరల్‌ను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు. మహిళా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన మౌలిక వసతులపై వివరాలు సేకరించాలని సూచించారు. ఈ మేరకు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ నంబర్ 770/2026 విచారణ సందర్భంగా తెలంగాణ న్యాయశాఖ కార్యదర్శి బి.పాపిరెడ్డి ఈ అఫిడవిట్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల వైద్య అత్యవసరాలు, కుటుంబ భద్రత, ఆర్థిక సహాయానికి తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ నిరంతరం పనిచేస్తోందని అఫిడవిట్‌లో ప్రభుత్వం తెలిపింది. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయనీ వెల్లడించింది.

## డ్రగ్స్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కుమారుడు.. పాజిటివ్‌గా నిర్ధారణ?

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ ఐఏఎస్ అధికారి కె. వెంకట్రామ్ రెడ్డి కుమారుడు భరత్ రాజ్ రెడ్డి డ్రగ్స్ కేసులో పోలీసుల విచారణను ఎదుర్కొన్నాడు. పరీక్షల్లో అతడు గంజాయి సేవించినట్లు తేలిందని పోలీసులు పేర్కొంటుండగా, ఈ వార్తలను అతడి తండ్రి వెంకట్రామ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. డ్రగ్స్ సరఫరాదారుల కాంటాక్ట్ లిస్టులో భరత్ రాజ్ పేరు ఉండటంతో మంగళహాట్ పోలీసులు జూలై 16న అతడిని విచారణకు పిలిచారు. విచారణలో భాగంగా నిర్వహించిన వైద్య పరీక్షల్లో అతడు గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయిందని పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో, నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) యాక్ట్‌లోని సెక్షన్ 27(బి) కింద వినియోగదారుడిగా పరిగణిస్తూ అతడికి నోటీసులు జారీ చేశారు. తాను స్వచ్ఛందంగా డ్రగ్స్ పునరావాస కేంద్రంలో చికిత్స పొందుతానని భరత్ రాజ్ పోలీసులకు తెలిపినట్లు సమాచారం. అయితే, ఈ ఆరోపణలను ఎమ్మెల్సీ వెంకట్రామ్ రెడ్డి పూర్తిగా తోసిపుచ్చారు. తన కుమారుడిని అరెస్ట్ చేశారని, అతను డ్రగ్స్ తీసుకున్నాడని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని, నిరాధారమైనవని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. పోలీసులు కేవలం ప్రాథమిక విచారణలో భాగంగా వివరాలు సేకరించారని, ఎటువంటి ఆధారాలు లభించలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం 'ఈగిల్' (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) వంటి ప్రత్యేక విభాగాలతో కఠిన చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ ఘటన ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం ఈ కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. డ్రగ్స్ నెట్‌వర్క్‌తో ఉన్న ఇతర సంబంధాలపై అధికారులు లోతుగా ఆరా తీస్తున్నారు.

# గల్ఫ్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూలై 17

జగిత్యాల రూరల్ మండలం ఆనంతారం గ్రామంలో గల్ఫ్ దేశంలో మరణించిన జలపతి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యులను ఆదుకోవడం ప్రభుత్వం బాధ్యత.మన ప్రాంతం నుండి గల్ఫ్ లో ఉపాధి అవకాశాల కోసం వెళ్లే వారు అధిక సంఖ్యలో ఉంటారు. గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని ఆ రోజు పార్లమెంట్ ఎన్నికలో నేను పోటీ చేస్తున్న సమయంలో ముఖ్యమంత్రితో గల్ఫ్ కార్మికులు,విదేశాలలో




చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అమలు చేయించడం జరిగింది.కానీ సంవత్సర కాలం నుండి గల్ఫ్ దేశాలలో చనిపోయిన వారి సుమారు 200 గల్ఫ్ కుటుంబాలకు డబ్బులు రావడం లేదు.చెక్కులు వచ్చిన వారికి కూడా ఇంత వరకు డబ్బులు విడుదల కాలేవు.ప్రభుత్వం వెంటనే గల్ఫ్ లో చనిపోయిన వారి బాధితుల కుటుంబ సభ్యులకు 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ఇక్కడ యువకులకు ఉపాధి లేకపోవడంతో ముక్యంగా మన ప్రాంతం నుండి విదేశాలలో ఉపాధి పొందుతున్నారు.ఉపాధి కోసం వెళ్లి గల్ఫ్ లో మరణించిన వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో లచ్చన్న,రాజు,జలెందర్,రాంచంద్రం, మోహన్,బషీర్,శ్రీపాల్,సురేందర్,రాకేశ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుడికి బకాయి వేతనం ఇప్పించిన బీఆర్టీయూ నాయకుడు రవి

-సంజయ్ కుమార్‌కు రావాల్సిన మే నెల జీతం చెల్లింపునకు కంపెనీ యాజమాన్యంతో చర్చలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 17:

జీడిమెట్ల పారిశ్రామికవాడలో ఓ కంపెనీలో పనిచేసిన కార్మికుడికి రావాల్సిన మే నెల వేతనం నిలిచిపోవడంతో, బీఆర్టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జోక్యం చేసుకుని యాజమాన్యంతో చర్చించి బకాయి వేతనం అందేలా చర్యలు చేపట్టారు. దీంతో కార్మికుడు తనకు జరిగిన అన్యాయం తొలగిందంటూ కార్మిక నాయకుడికి కృతజ్ఞతలు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల పారిశ్రామికవాడలో ఉన్న ఓ ప్రైవేట్ కంపెనీలో సంజయ్ కుమార్ అనే కార్మికుడు గత కొన్నేళ్లుగా విధులు నిర్వహించారు. వ్యక్తిగత, అనివార్య కారణాల వల్ల ఉద్యోగం నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. అయితే ఉద్యోగం వీడిన అనంతరం ఆయనకు రావాల్సిన మే నెల వేతనాన్ని కంపెనీ యాజమాన్యం చెల్లించకుండా పలుమార్లు




తిప్పించిందని సమాచారం. వేతనం కోసం పలుమార్లు యాజమాన్యాన్ని సంప్రదించినప్పటికీ స్పష్టమైన సమాధానం రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంజయ్ కుమార్, తోటి కార్మికుల సూచన మేరకు బీఆర్టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిని ఆశ్రయించారు. తనకు జరిగిన విషయాన్ని వివరించి న్యాయం చేయాలని కోరారు. విషయాన్ని తెలుసుకున్న రవి వెంటనే స్పందించి సంబంధిత కంపెనీ యాజమాన్యాన్ని కలిసి కార్మికుడికి రావాల్సిన బకాయి వేతనం చెల్లించే అంశంపై చర్చించారు. కార్మిక చట్టాల ప్రకారం ఉద్యోగికి రావాల్సిన వేతనాన్ని ఆలస్యం చేయకుండా చెల్లించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉంటుందని గుర్తు చేస్తూ సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం యాజమాన్యం సంజయ్ కుమార్‌కు రావాల్సిన మే నెల వేతనాన్ని చెల్లించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో తన సమస్యను పట్టించుకుని తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో ఇలాంటి స్పందన ఎంతో ధైర్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, సుదర్శన్, జగన్, మోజెష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాం సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలి

-బిజెపి నాయకులు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 17.

కోటగిరి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద బిజెపి మండల అధ్యక్షుడు వేముల నవీన్ ఆధ్వర్యంలో రైతు గోస బిజెపి భరోసా అనే కార్యక్రమంలో భాగంగా బిజెపి ఉమ్మడి మండలాల నాయకులు రైతులు నిజం సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... సీఎం ముఖ్యమంత్రి హోదాలో ఉండి రైతుల పంట పొలాలపై రక్తం చిమ్ముకోండి అనే పదాన్ని వాడడంపై రైతులు అగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన పై మండిపడ్డారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల దృశ్య పంటల సాగుకు తాగునీటిని సరఫరా చేయాలని, కోటగిరి రైతుల సమస్యల పరిష్కారం కోసం తక్షణమే జిల్లా ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తూ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్





గంగాధర్ కు అందజేశారు. ఇప్పటికే వేల ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేయగా వర్షాలు లేకపోవడంతో ప్రాజెక్టుల నుండి త్రాగునీరు కాక సాగు భూములకు నీరు అందకపోవడంతో పంట పొలాలు అన్ని ఎండిపోతున్నాయని అన్నారు. నిజంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 6.5 టిఎంసిలు నీరు ఉండగా రైతుల పంట పొలాలను కాపాడేందుకు నీటిని విడుదల చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి పోతంగల్ రుద్రూర్ మండలాల పార్టీ అధ్యక్షులు వేముల నవీన్ ప్రకాష్ పటేల్ హరికృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల లక్ష్మీనారాయణ జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు ప్రశాంత్ గౌడ్ రామన్న మోహన్ రావు దేశాయ్ పార్వతీ మురళి సాయి కుమార్ గౌడ్ జగదీష్ శ్యామ్ వెంకటేష్ గజేందర్ గంగాధర్ సాయి ప్రసాద్ రాజేష్ శ్రీనివాస్ నరేష్ విజయ్ మక్కయ నాగనాథ్ పటేల్ రవికుమార్ గంగాధర్ మహిళా మోర్చా జిల్లా నాయకురాలు శ్యామల మండల బిజెపి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హల్దీ వాగుకు జీవం పోయాలి







-కొండ పోచమ్మ సాగర్ నుంచి నీటి విడుదల చేయాలి
-హల్దీ వాగుకు కాళేశ్వరం జలాలే ఊపిరి
-సాగునీరు లేక వేల ఎకరాల వరికి ముప్పు
-రైతన్నల ఆర్తనాదం.. హల్దీ వాగులో నీరు వదలండి

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 17 (తెలంగాణ పత్రిక):

ఒకప్పుడు వ్యవసాయానికి జీవనాడిగా నిలిచిన హల్దీ వాగు ప్రస్తుతం పూర్తిగా ఎండిపోవడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం, వాగులో నీటి ప్రవాహం లేకపోవడంతో హల్దీ వాగు వెలవెలబోతోంది. ఈ వాగుపై ఆధారపడి సాగు చేస్తున్న వేలాది మంది రైతులు తమ పంటల భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొండపోచమ్మ సాగర్ కు దిగువన కూతవేటు దూరంలోని వర్గల్ మండలంలోపుట్టిన హల్దీ వాగు తూప్రాన్, మాసాయిపేట, వెల్దుర్తి, కొల్చారం, మెదక్ తదితర మండలాల గుండా ప్రవహిస్తూ వేల ఎకరాల వ్యవసాయ భూములకు ప్రధాన సాగునీటి వనరుగా నిలుస్తోంది. ప్రస్తుతం వాగు పూర్తిగా ఎండిపోవడంతో సాగునీటి కొరత తీవ్రంగా మారింది. ఈ సీజన్‌లో ఇప్పటికే అనేక మంది రైతులు అప్పులు చేసి, బోర్లపై ఆధారపడి వరి నాట్లు వేశారు. అయితే సరైన వర్షాలు లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో పంటలను కాపాడుకోవడం కష్టసాధ్యంగా మారింది. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులతో భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులు ఆ పెట్టుబడులు తిరిగి వస్తాయో లేదోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హల్దీ వాగులో వెంటనే నీటి ప్రవాహం కల్పిస్తేనే వేల ఎకరాల వరి పంటలు కాపాడబడతాయని రైతులు చెబుతున్నారు.కొండ పోచమ్మ సాగర్‌లో అందుబాటులో ఉన్న కాళేశ్వరం జలాలను వెంటనే హల్దీ వాగులోకి విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. హల్దీ వాగు ఎండిపోవడం వల్ల రైతులతో పాటు వ్యవసాయ కూలీల జీవనోపాధిపైనా తీవ్ర ప్రభావం పడుతోంది. పంటలు దెబ్బతింటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తం సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల మంత్రులు తక్షణమే స్పందించి పరిస్థితిని పరిశీలించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని కొండ పోచమ్మ సాగర్ నుంచి కాళేశ్వరం జలాలను హల్దీ వాగులోకి వెంటనే విడుదల చేసి, వేల ఎకరాల పంటలను కాపాడాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా అత్యవసర చర్యలు చేపడితే ఈ సీజన్‌లో రైతులకు ఊరట లభిస్తుందని, వారి ముఖాల్లో మళ్లీ ఆనందం వెల్లివిరుస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జన సాహిత్య అకాడమీ జాతీయ సేవా పురస్కార్ గ్రహీత శేఖర్ సేనాపతికి వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఘన సన్మానం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 17, తెలంగాణ పత్రిక

హైదరాబాద్‌లో జన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ సేవా పురస్కార్ అందుకున్న ప్రముఖ సామాజిక సేవకుడు శేఖర్ సేనాపతిని శుక్రవారం వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ పుల్కం రాజు తన ఛాంబర్‌లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, శేఖర్ సేనాపతి సేవలు కేవలం వేములవాడ పట్టణానికే



పరిమితం కాకుండా రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా విస్తరించి ఉన్నాయని కొనియాడారు. అనునిత్యం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజాన్ని సంఘటితం చేసే దిశగా ఉన్నత భావాలతో ముందుకు సాగుతున్న ఆయన సేవలు ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు.భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. అలాగే శేఖర్ సేనాపతి మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి సేవా పురస్కారాలు అందుకోవడంతో పాటు ప్రజల ఆదరాభిమానాలు మరింత పొందాలని చైర్‌పర్సన్ పుల్కం రాజు ఆకాంక్షించారు.

## యువచైతన్య దీపం ఫౌండేషన్ వృద్ధాశ్రమానికి నీటి మోటార్ అందజేసిన లాల్ మొహమ్మద్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 17, తెలంగాణ పత్రిక

తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ లీగల్ అండ్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి లాల్ మొహమ్మద్ సామాజిక బాధ్యతను చాటుతూ యువచైతన్య దీపం ఫౌండేషన్ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వృద్ధాశ్రమానికి ఆర్థిక సహాయం అందించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాలిటీ 15వ వార్డులో యువచైతన్య



దీపం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాశ్రయుల వృద్ధాశ్రమంలో నీటి కోసం ఉపయోగించే సంప్ మోటార్ కాలిపోవడంతో వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న లాల్ మొహమ్మద్ స్పందించారు. వెంటనే సుమారు రూ.8 వేల విలువైన కొత్త నీటి మోటార్‌ను కొనుగోలు చేసి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ సేనాపతికి అందజేశారు.ఈ సందర్భంగా శేఖర్ సేనాపతి మాట్లాడుతూ, వృద్ధాశ్రమంలో నెలకొన్న సమస్యను వెంటనే గుర్తించి సహాయం చేసిన లాల్ మొహమ్మద్ గారి ఉదారతకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో సేవా భావం కలిగిన వ్యక్తులు ముందుకు వస్తే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో యువచైతన్య దీపం ఫౌండేషన్ కోనరావుపేట మండల అధ్యక్షుడు, ఫౌండేషన్ సభ్యులు అక్కునూరి గణేష్, గుణ శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.


## వడ్డెర్ల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

-మంత్రి కొండా సురేఖను కలిసిన వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక నారాయణ

తెలంగాణ పత్రిక, హైదరాబాద్, జూలై 17:

రాష్ట్రంలోని వడ్డెర సమాజం సంక్షేమం, సామాజిక--ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, యువ





తకు నైపుణ్యాభివృద్ధి, మహిళల సాధికారత తదితర అంశాలపై తెలంగాణ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక నారాయణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. హైదరాబాద్‌లో మంత్రి కొండా సురేఖను కలిసిన సందర్భంగా గుంజ రేణుక నారాయణ ఆమెకు పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. అనంతరం వడ్డెర సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, కార్పొరేషన్ ద్వారా అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలు, పెండింగ్‌లో ఉన్న అంశాల పరిష్కారం, యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, మహిళల ఆర్థిక సాధికారత వంటి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా గుంజ రేణుక నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డెర సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, కార్పొరేషన్ ద్వారా మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి కొండా సురేఖ వడ్డెర సమాజ సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్పొరేషన్ ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి వడ్డెర ప్రజల జీవనోన్నతికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అనారోగ్య సమస్యతో మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

మునగాల – ప్రతినిధి, జూలై 17, తెలంగాణ పత్రిక,



సూర్యాపేట జిల్లా మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో శుక్రవారం విషాద ఘటన చోటుచేసుకుంది. అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి వ్యవసాయ భూమిలోని వేపచెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మునగాల ఎస్ఐ సంజీవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు చిట్యాల లింగయ్య (45), తండ్రి రాములు, భక్తలపురం గ్రామానికి చెందినవాడు. ఆయన భార్య ఉపేంద్ర, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న లింగయ్య చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ఆసుపత్రికి వెళ్లి, అనంతరం మునగాలలోని తన అత్తగారి ఇంటికి వచ్చాడు. అక్కడి నుంచి రాత్రి తన బంధువుల గ్రామమైన తాడ్వాయికి వెళ్లాడు.

**వ్యవసాయ భూమిలో ఉరివేసుకుని మృతి**

తాడ్వాయి గ్రామ సమీపంలోని వ్యవసాయ భూమిలో ఉన్న వేపచెట్టుకు ఉరివేసుకుని లింగయ్య ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. భార్య, ఇద్దరు కుమార్తెల రోదనలు స్థానికులను కలచివేశాయి.

**ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు**

సమాచారం అందుకున్న మునగాల ఎస్సై సంజీవరెడ్డి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.


# ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల పేరుతో టీ.సీ. నిలిపివేత

**–ఇంటర్మీడియట్ విద్యాధికారికి విద్యార్థిని ఫిర్యాదు**



కొత్తగూడెం, జూలై 17:(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇంకా అందలేదనే కారణంతో ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీ.సీ.) ఇవ్వడం లేదని ఆరోపిస్తూ కొత్తగూడెంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలపై విద్యార్థిని జంపాల తేజస్విని, తండ్రి దివంగత లక్ష్మణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి శుక్రవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. తేజస్విని 2024––26 విద్యా సంవత్సరంలో కృష్ణవేణి జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూపులో



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసింది. ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇంకా కళాశాలకు రాలేదనే కారణాన్ని చూపుతూ యాజమాన్యం టీ.సీ. ఇవ్వడానికి నిరాకరిస్తోందని ఆమె ఆరోపించింది. పలుమార్లు కళాశాల యాజమాన్యాన్ని సంప్రదిం చినప్పటికీ ఎలాంటి స్పందన లభించలేదని ఫిర్యాదులో పేర్కొంది. ఉన్నత విద్యలో చేరేందుకు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ అత్యవసరమని, వెంటనే టీ.సీ. ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న కళాశాల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని ఆమె కోరింది. ఈ ఫిర్యాదుపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు ఎలా స్పందిస్తారన్నది

# కన్నవారి సేవలోనే సుఖసంతోషాలు.. వారి కంట కన్నీరు సకల అనర్థాలకు మూలం

**–మెదరబస్తీలో జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సదస్సు**

కొత్తగూడెం, జూలై 17 (తెలంగాణ పత్రిక):





తల్లిదండ్రుల సేవలోనే ఆయువు, ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు దాగి ఉన్నాయని, కన్నవారి కంట కన్నీరు పెట్టించడం సకల అనర్థాలకు మూలమని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భంగా మెదరబస్తి గణేష్ టెంపుల్ పరిధిలోని మస్జిద్–ఏ–వహీద్లో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) బోధనల ప్రకారం తల్లిదండ్రుల సేవ చేయడం అత్యున్నత ధర్మమని పేర్కొన్నారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం జీవితాంతం శ్రమించి, త్యాగాలు చేసే తల్లిదండ్రుల పట్ల ప్రేమ, గౌరవం, కృతజ్ఞతతో వ్యవహరించాలని ఖుర్ఆన్ ఆదేశిస్తోందన్నారు. తల్లిదండ్రులు వృద్ధాప్యంలోకి వచ్చిన తర్వాత వారితో కఠినంగా మాట్లాడకూడదని, "ఉఫ్" అనే మాట కూడా అనరాదని, చిన్నతనంలో వారు చూపిన ప్రేమ, ఆప్యాయతను సంతానం వారికి తిరిగి అందించాలని సూచించారు. సొంత తల్లిదండ్రులతో పాటు ఇతరుల తల్లిదండ్రులను కూడా గౌరవించడం నిజమైన ఆరాధనలో భాగమని చెప్పారు. ఆధ్యాత్మికత అంటే కేవలం నమాజ్, రోజా, హజ్ వంటి ఆరాధనలు మాత్రమే కాదని, కుటుంబ సభ్యులు, బంధువులు, సమాజంలోని ప్రతి ఒక్కరితో మంచిగా వ్యవహరించడం కూడా దైవానుగ్రహాన్ని పొందే మార్గమని వివరించారు. ప్రతి మతం తల్లిదండ్రులను గౌరవించాలని, వారి మనసు నొప్పించరాదని బోధిస్తోందన్నారు. భారతీయ సంస్కృతిలో తండ్రి మాట కోసం రాజ్యాన్ని వదలి 14 సంవత్సరాలు వనవాసం చేసిన శ్రీరాముడు, అంధులైన తల్లిదండ్రులను కావడిలో మోసుకొని తీర్థయాత్ర చేయించిన శ్రావణ కుమారుడు వంటి ఆదర్శాలను గుర్తుచేశారు. అలాగే "తల్లి పాదాల చెంతనే స్వర్గం ఉంది, తండ్రి సంతోషంలోనే దేవుని సంతోషం దాగి ఉంది" అనే ప్రవక్త ముహమ్మద్ బోధనలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ కన్నవారికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల ఆశీర్వాదం పొందిన జీవితం సార్థకమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ మౌలానా, జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు షారుఖ్, గాంధీ సలావుద్దీన్, అజ్వర్ బేగ్, అన్వర్, మంజర్ తదితరులు పాల్గొన్నారు.

# నిధుల లేమితో మధ్యలోనే వదిలేసిన వాటర్ ట్యాంక్

**–ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి ఇబ్బందులు పడుతున్న వార్డు ప్రజలు**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 18

మూడు నెలల్లో వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేసి వార్డు ప్రజలకు నీళ్లు అందిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్..? కానీ అసలు పూర్తే కానీ వాటర్ ట్యాంక్. కోట్ల రూపాయలు వెచ్చించిన సామాగ్రి తుప్పు పట్టి వృధాగా పోతున్న వైనం.. అసలు ఎప్పుడు పూర్తవుతుందో,పూర్తి అవుతుందా కాదా తెలియని సందిగ్ధ పరిస్థితి...? ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో దాదాపు 12 కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేస్తున్న వాటర్ ట్యాంకు.. ప్రస్తుతం వాటర్ ట్యాంకు కింద మట్టి కొట్టుకుపోయి కనిపిస్తుంది. ప్రస్తుత పరిస్థితి లో, రాబోయే రోజుల్లో నీటి కొరత తీవ్రంగా ఉంటుంది అనే ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో ఇట్టి వాటర్ ట్యాంక్ నిర్మాణం తొందరగా పూర్తి చేసి నీటి కొరత లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# ఆత్మకూరు పాత బస్ స్టాండ్‌లో అన్ని ఆర్టీసీ బస్సులు ఆగాలి

**–ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించిన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలి:**

**–టీడీపీ నాయకుడు కందుకూరి నరేష్ హెచ్చరిక**

ఆత్మకూరు, జూలై 17 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు పాత బస్ స్టాండ్‌లో ఎక్స్‌ప్రెస్, డీలక్స్, ఆర్డినరీతో పాటు అన్ని టీజీఎస్‌ఆర్టీసీ బస్సులు తప్పనిసరిగా ఆగేలా చర్యలు తీసుకోవాలని, ప్రయాణికులతో అమర్యాదగా ప్రవర్తించిన డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హనుమకొండ––ములుగు మార్గంలో ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు ఆత్మకూరు మీదుగా ప్రయాణిస్తున్నప్పటికీ, కొంతమంది డ్రైవర్లు పాత బస్ స్టాండ్‌లో బస్సులు నిలపకుండా వెళ్లిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జూలై 16న సాయంత్రం హనుమకొండ––ములుగు మార్గంలో నడిచే ఓ ఎక్స్‌ప్రెస్ బస్సు ఆత్మకూరు పాత బస్ స్టాండ్ వద్ద ఆగకుండా వెళ్లిపోయిందని,



ప్రయాణికులు నిలపాలని కోరినా సంబంధిత డ్రైవర్ దురుసుగా ప్రవర్తించి కొత్త బస్ స్టాండ్ వద్ద మాత్రమే దింపాడని ఆరోపించారు. ఈ ఘటనతో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారని పేర్కొన్నారు. ఈ ఘటనపై సంబంధిత డ్రైవర్‌పై విచారణ జరిపి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా డ్రైవర్లు, కండక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. ఈ అంశంపై వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో గౌరవ రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడంతో పాటు, తన ఆధ్వర్యంలో ఆర్ఎంఓ కార్యాలయం మరియు వరంగల్––2 డిపో కార్యాలయం ఎదుట ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన, ముట్టడి కార్యక్రమం చేపడతామని కందుకూరి నరేష్ హెచ్చరించారు.

# మహిళా సంఘాల అభివృద్ధికి మరో అడుగు

**–2 ఇంక్లైన్ గ్రామపంచాయతీలో వెలుగు**

**–డ్వాక్రా సమావేశ భవనానికి శంకుస్థాపన**

సుజాతనగర్, జూలై 17 (తెలంగాణ పత్రిక):



సుజాతనగర్ మండలంలోని రామవరం––2 ఇంక్లైన్ గ్రామపంచాయతీ పరిధిలో వెలుగు, డ్వాక్రా మహిళా సంఘాల సమావేశాల నిర్వహణ కోసం నిర్మించనున్న నూతన భవనానికి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంజూరు చేసిన నిధులతో ఈ భవనం నిర్మించనున్నారు. గ్రామ సర్పంచ్ గుగులోతు అరుణ, ఉపసర్పంచ్ సింగరాల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలకు శాశ్వత సమావేశ భవనం ఏర్పాటవడం ద్వారా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని నాయకులు తెలిపారు. గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ఈ భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎల్లబోయిన రాములు, కళావతి, గడ్డం మురళి, సింగిరాల రేణుక, బండి శృతి, పూనెం రాజమణి, సీపీఐ రామవరం ప్రజా సంఘాల నిర్మాణ కార్యదర్శి, అభ్యుదయ కవి తూముల శ్రీనివాస్, సీపీఐ కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అంకుష్, మాజీ సర్పంచ్ గుగులోతు నగేష్, పంచాయతీ కార్యదర్శి రోహిణి, మహిళా నాయకులు పాముల ఉమామహేశ్వరి, కావ్య, తూముల రత్నకుమారి, గుంజపడుగు సరిత, అనుపమ, కల్పన, అర్చన, ఓం లత, లహరి, జయలక్ష్మి, కాంట్రాక్టర్ రవి, సీపీఐ గరిపేట నాయకులు రాంబాబు, సీపీఐ యువ నాయకుడు సింగిరాల బన్నీ తదితరులు పాల్గొన్నారు. అవసరమైతే దీనికి తెలంగాణ పత్రిక శైలిలో మరింత ఆకర్షణీయమైన ప్రధాన శీర్షిక, ఉపశీర్షికతో కూడా సిద్ధం చేస్తాను.

# ఆపద్భాంధవులు సాహసం

-కనీసం రోడ్డు మార్గం లేదు.
-ఇప్పటికీ తప్పని డోలీ మోత కష్టాలు..
-అంబులెన్స్ వెళ్ళడానికి లేని రోడ్డు మార్గం.
-అయిన ప్రాణాలు కాపాడిన అంబులెన్స్ సేవకులు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి జూలై 17:

ప్రభుత్వాలు మారిన మారుమూల గిరిజన ప్రాంతాల బతుకులు మారడం లేదు, రోడ్డు మార్గం లేక అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని మైళ్ళ దూరం డోలీ మోతతో రోడ్డుకు చేరిన జ్వర పీడితుడు.విధుల్లో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేసే 108 ఆపద్భాంధవులు చేసిన ఈ గొప్ప పనికి యావత్ ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే ములుగు జిల్లా ఏజెన్సీ ఐటిడిఏ ఏటూరునాగారం మండలం గుర్రాలాబావికి చెందిన గోత్తి కోయ గిరిజన యువకుడు మడకం అయితయ్య 18 సంవత్సరాల గత నాలుగు రోజుల నుండి జ్వరం రావడంతో దగ్గరలోని ఆర్ ఎం పి దగ్గర చికిత్స తీసుకున్నాడు.అప్పటికి నయం కాకపోవడంతో రక్త కణాలు తగ్గి అపార్మరక స్థితిలోకి వెళ్ళిపోయాడు. గమనించిన బంధువులు ఏటూరునాగారం అంబులెన్స్ కి సమాచారం ఇవ్వగా విషయం తెలుసుకున్న ఈ ఏం టి శివలింగంప్రసాద్,పైలట్ కోటి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని వేళ్ళి





చూడగా తీర కనీసం రోడ్డు మార్గం లేని బురద కాలి నడకన , అంబులెన్స్ వెళ్లలేని దారి ఉండడంతో ఎలాగైనా ప్రాణాలు నిలిపాలని ఎదురుగా వెళ్ళి డోలీ సహాయంతో రోడ్డు, అంబులెన్స్ వరకు భుజాన మోసుకొచ్చారు.అనంతరం బాధితుని పరీక్షించగా అపస్మారక యువకునికి బాడీలో చక్కెర స్థాయి పడిపోయి,తీర్వ జ్వరం ఉండడాన్ని గమనించి ఈఆర్సిపి డాక్టర్ మౌనిక సూచన,సలహాల మేరకు కావలసిన సూదులు,మందులు,గ్లూకోజు బాటిల్ ఇచ్చి హుటాహుటిన మెరుగైన వైద్యసేవల కి ఏటూరు నాగారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి తరలించి పూర్తి వివరణను వైద్యులకు వివరించి చేర్పించారు. ఇంతటి గొప్ప మానవత్వాన్ని చాటుకున్న అంబులెన్స్ సేవకులు,ఉపకారులకు యావత్ ప్రజానీకం అభినందించారు.ప్రాణం విలువ లెక్క కట్టనిది,ప్రాణం మీదకు వచ్చినప్పుడు అంబులెన్స్ కి కాల్ చేసి వచ్చి తీసుకెళ్లి ప్రాణాన్ని కాపాడుతుందన్న నమ్మకాన్ని నిలబెట్టుకున్న అంబులెన్స్ నిర్వహణ సంస్థకు,సిబ్బందికి స్థానికులు శభాష్ అంటున్నారు.

# గడువులోగా సర్ దరఖాస్తులను బిఎల్ఓ లకు అందజేయాలి

-బీజేపీ మండల అధ్యక్షుడు వడ్లసంతోష్ చారి

పాపన్నపేట,జూలై 17:(తెలంగాణ పత్రిక)

భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ప్రక్రియ తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) పాపన్నపేట మండలంలో అన్ని బూతులలో బిఎల్ఓ లను నియమించినట్లు పాపన్నపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు వడ్లసంతోష్ చారి తెలిపారు.శు క్రవారం నాడు ఆయన మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ ప్రక్రియను సమీక్షించి ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బాచారం గ్రామంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గడువు పొడిగించినప్పటికీ ఒకేసారి తాకిడి ఎక్కువైతే సర్వర్లు మొరాయించే అవకాశం ఉన్నందున ప్రజలందరూ





వీలైనంత త్వరగా సర్ దరఖాస్తులను బిఎల్ఓలకు అందేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రభుత్వం,ప్రభుత్వ యంత్రాంగం కూడా కొద్దిగా అలసత్వం ప్రదర్శిస్తు ందనీ, ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ప్రజలకు సర్ పై అవగాహన కల్పించడంలో బిజెపి నాయకులు ముందుండాలని ఆయన ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.రాబోయే కాలంలో భారతీయతకు కేవలం ఓటర్ గుర్తింపు కార్డు మాత్రమే ప్రామాణికం అవుతుందని,మరే ఇతర కార్డు కూడా ప్రామాణికం కాబోదని ప్రజలు ఈ విషయాన్ని గుర్తెరిగి తక్షణమే వారి ఇన్యూమేరేషన్ ఫారాలను బిఎల్ఓ లకు అందజేయాల్సిందిగా బీజేపీ పార్టీ తరపున సూచిస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి నాగభూషణం, మైనార్టీ మోర్చా అధ్యక్షులు గౌస్,కార్యదర్శులు సాయిబాబా, జిన్నగోపాల్, మల్లేశం,బాచారం బూత్ అధ్యక్షులు బిఎల్ఓ వెంకట్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు అంగన్వాడీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ తనిఖీ





-పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలి
-అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 17, తెలంగాణ పత్రిక

అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడులోని అంగన్వాడి కేంద్రంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని కోడిగుడ్లు, బాలామృతం, పిల్లల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. రోజూ ఎందరు పిల్లలు వస్తున్నారు? వారికి ఆట పాటల ద్వారా బోధన పై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల సేవలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోడిగుడ్లు, పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. పిల్లలు ప్రతి రోజూ కేంద్రానికి వచ్చేలా చూడాలని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఆటపాటల ద్వారా పిల్లలకు సులభంగా బోధన చేయాలని పేర్కొన్నారు.

# సర్పంచులు సమిష్టి కృషితో సర్ నమోదుని విజయవంతం చేయాలి

-నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 17

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల సర్పంచ్ల ఫోరం సమావేశాన్ని శుక్రవారం రోజున నిర్వహించారు ఈ సమావేశంలో సర్పంచులు పాల్గొని వారు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు హాజరయ్యారు ఆయన సర్పంచుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సర్ కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేస్తూ ప్రతి అర్హుడి ఓటరు నమోదును పూర్తి చేయాల్సిన బాధ్యత సర్పంచ్ లపై ఉన్నదని ఓటు నమోదు ఆవశ్యకత అవసరాన్ని గురించి వివరించారు నమోదు ప్రక్రియలో చోటుచేసుకునే అవకతవకలపై సర్పంచ్లతో చర్చించి,



పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నమోదు జరిగేలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు

## శంషాబాద్ మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులుగా కట్కూరి కోటేశ్వర్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 17 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామ సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ శంషాబాద్ మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులుగా నియ మితులయ్యారు. సందర్భంగా శంషాబాద్ మండలం లోని ఆయా గ్రామాల సర్పంచులు కట్కూరి కోటేశ్వర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కట్కూరి కోటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకు ంటానని గ్రామాల అభివృద్ధికై కృషి చేస్తానని అన్నారు.

## మానవత్వం చాటుకున్న జగిత్యాల పట్టణ పోలీసులు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 17

జగిత్యాల పట్టణ పోలీసులు తమ మానవీయ కోణాన్ని చాటుకుంటూ పట్టణ ప్రజల ప్రశంసలు అందుకున్నారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని వీధుల్లో నిరాశ్రయులుగా,మతిస్థిమితం కోల్పోయి,దయనీయస్థితిలో జీవిస్తున్న 14 మంది వ్యక్తులను గుర్తించి వారికి స్నానం చేయించి, హెయిర్ కటింగ్ చేయించి,కొత్త దుస్తులు అందించారు. అనంతరం వారికి ఆహారం అందించి ఆత్మవిశ్వాసంతో జీవించేలా తొలి అడుగు వేశారు.అవసరమైన ఫార్మాలిటీస్ పూర్తి చేసి మెరుగైన చికిత్స కోసం వారిని హైదరాబాదులోని ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రాణాలను కాపాడడమే కాదు, శాంతి భద్రతలను కాపాడుతూ, నిరాశ్రయులకు అండగా నిలిచి వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించిన పోలీసులపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో ఎ-6 నిందితుడు బెటాలియన్ కానిస్టేబుల్ వెంకటేష్ అరెస్ట్



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 17

కొత్తగూడెం 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడికి సంబంధించిన కేసులో ఏ-6 నిందితుడు, బెటాలియన్ కానిస్టేబుల్ వెంకటేష్‌ను కొత్తగూడెం 2 టౌన్ పోలీసులు అరెస్ట్ చేసిన కేసు వివరాలను కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. కేసు వివరాల ప్రకారం.. నిందితుడు మైనర్ బాలికను కొత్తగూడెం పాత డిపో ప్రాంతంలోని ఒక గదికి తీసుకెళ్లిన సమయంలో, ఆ గదిలో నిందితులకు ఆశ్రయం కల్పించిన ఏ-6 బెటాలియన్ కానిస్టేబుల్ వెంకటేష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి బాధితురాలి తల్లి 11.07.2026న కొత్తగూడెం 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఏ-6 నిందితుడు వెంకటేష్‌ను కొత్తగూడెం 2 టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

తానూర్:జూలై 17 (తెలంగాణ పత్రిక):





మండల కేంద్రంలోని మూడవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుగంధ మాధవరావు పాటిల్ పాల్గొని చిన్నారులకు సంప్రదాయ బద్ధంగా అన్నప్రాసన చేయించి, అనంతరం ప్రభుత్వం అందజేసిన నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగంధ మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలతో పాటు పోషకాహారంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడి సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరస్వతి, వార్డ్ నెంబర్, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఫుడ్ పాయిజన్ బాధితులను పరామర్శించిన జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 17, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల పట్టణంలోని ఓ హోటల్‌లో ఆహారం తీసుకున్న అనంతరం అస్వస్థతకు గురై ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రాజన్న సిరిసిల్లలో చికిత్స పొందుతున్న బాధితులను జిల్లా వైద్య ఒ ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ ఈరోజు పరామర్శించారు.ఆసుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించి బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోగికి అవసరమైన వైద్య సేవలు, మందులు, ద్రవ చికిత్స (×ఎ ఫ్లూయిడ్స్) మరియు ఇతర వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, అనుమానాస్పద పరిస్థితుల్లో విక్రయించే ఆహార పదార్థాలను తినరాదని సూచించారు. ఆహారం తీసుకున్న తర్వాత వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు, సంబంధిత విభాగాల అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ నాణ్యతను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల రూరల్ ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూలై 17



శుక్రవారం మేడి పెల్లి మండలంలోని సాంఘిక సంక్షేమ పాఠశాల గురుకులంను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, రుచిపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు భోజనం సక్రమంగా, సమయానికి అందుతున్నదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. డైట్ మెను, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ, కిచెన్ షెడ్ విధానాలపై ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా వారికి అందించే భోజనం నాణ్యంగా, పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. వంటశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.సంక్షేమ పాఠశాలల్లో మెనూ సమర్థవంతంగా అమలు కావాలని అన్నారు.విద్యార్థులకు సురక్షితమైన, శుభ్రమైన వాతావరణంలో భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, సంక్షేమ అధికారి కె. రాజ్ కుమార్,జిల్లా విద్యాధికారి కె.రాము,శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి,తహసీల్దార్, ఎంపిడివో,మండల విద్యాధికారి పాఠశాల ఉపాధ్యాయులు,సంబంధిత అధికారులు,తదితరులు ఉన్నారు.

## ర్యాగింగ్ చేయడం చట్టపరమైన నేరం: విద్యార్థులకు న్యాయ అవగాహన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 17, తెలంగాణ పత్రిక






ర్యాగింగ్ వల్ల విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, ర్యాగింగ్ చేయడం చట్టపరంగా శిక్షార్హమైన నేరమని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి. పర్శరాములు హెచ్చరించారు. ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాయత్రి డిగ్రీ ఒ పీజీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (ఙూూూ), రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో, సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి పి. లక్ష్మణాచారి సమన్వయంతో "ర్యాగింగ్ అనే సామాజిక దుష్ప్రవర్తనను పూర్తిగా నిర్మూలించాలి" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టి. పర్శరాములు మాట్లాడుతూ, విద్యాసంస్థల్లో కొత్తగా చేరిన విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా విద్యను అభ్యసించే వాతావరణం కల్పించడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని అన్నారు. విద్యార్థులు పరస్పరం గౌరవం, స్నేహభావంతో మెలగాలని, ర్యాగింగ్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, మత్తు పదార్థ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, కుంట శ్రీనివాస్, బూర మధుసూదన్, పారా లీగల్ వాలంటీర్ సింధుజ, కళాశాల ప్రిన్సిపల్ ప్రతిభ, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్నాథం ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :




పెరుమాండ్ల జగన్నాథం గారి ఆశయ సాధనకు యువత పాటుపడాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. శుక్రవారం రోజు గుర్తురు గ్రామంలో అమరజీవి కామ్రేడ్ పెరుమాండ్ల జగన్నాథం గారి 45వ వర్ధంతి కార్యక్రమం సిపిఎం పార్టీ తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ అధ్యక్షతన సభ జరిగింది. ముందుగా గ్రామ సీనియర్ నాయకులు ఉమ్మగాని యాకయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభలో జగన్నాథం ను ఉద్దేశించి అశోక్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా మానుకోట తాలూకా లో సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాతలలో జగన్నాథంది ప్రముఖ పాత్రని వారు కొనియాడారు. ఆ రోజుల్లోనే జీతగాండ్లకు జీతాలు పెరగాలని, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి జీతాలు పెంచిన ఘనత జగన్నాథందని వారు అన్నారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం, అప్పుడున్న కలెక్టర్ కాకి మాధవరావు తో మాట్లాడి కలిగిత కార్మికులకు సొసైటీలు ఏర్పాటు చేయించి, వారికి రుణాలు వచ్చేలా, తాటి చెట్టు పై హక్కు కలిగిన పోరాటం చేసి సాధించిన నాయకుడు జగన్నాథం అనివారన్నారు. నిత్యం పేదల కోసం పరితపించే వ్యక్తిత్వం జగన్నాథం ఉందని ఇది ఓరవలేని కాంగ్రెస్, రాడికల్ గుండాలు జగన్నాథం గారిని హత్య చేశారని, జగన్నాథం మరణం ఈ ప్రాంతంలో వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని వారు ఈసందర్భంగా అన్నారు. జగన్నాథం మరణించి 45 సంవత్సరాలైనా కూడా వారు పేద ప్రజలకు చేసిన సేవలు మరువలేమని వారి ఆశయ సాధన కోసం ఎల్లవేళల కృషి చేస్తామని వారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదోడిని మరింత పేదోడిని చేసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి తప్ప, పేదోడికి కష్టాలు తీర్చే ప్రభుత్వాలు కాదని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు, పెట్టుబడిదారుల వైపు కాకుండా, పేదల పక్షం ఆలోచించి, ప్రభుత్వ నిర్ణయాలు చేయాలని, ప్రభుత్వ నిర్ణయాలలో మార్పులు మారకపోతే ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జగన్నాథం కన్న కలల కోసం ప్రజలందరూ ఎదురు తిరగాల్సిన అవసరం ఉందని వారి సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జమ్మల శ్రీను, డోనకా దుర్గయ్య బోర స్వామి, బొల్లం మమత, వెంకట్ రెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, శంకర్, కౌసర్ల లక్ష్మయ్య, కోటగిరి సంతోష్, కొండ రాము, తిమిడి రవి, రాధా, భాగ్య, సమీనా, శ్రీలత, వరలక్ష్మి, చెన్నమ్మ, వారి కుటుంబ సభ్యులు పెరుమాండ్ల మధుబాబు, సరోజన, లెనిన్ బాబు వారి పిల్లలు అందరూ పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తులకు దమ్మపేట బార్ అసోసియేషన్ వినతి

-కోర్టులో మౌలిక వసతుల కల్పనకు విజ్ఞప్తి
-నూతన సబ్ కోర్టు మంజూరు చేయాలని కోరిక
-సానుకూలంగా స్పందించిన న్యాయమూర్తులు

తెలంగాణ పత్రిక దమ్మపేట, జూలై 17



జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని దమ్మపేట బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైదరాబాద్‌లోని రాష్ట్ర హైకోర్టులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోర్ట్‌ఫోలియో న్యాయమూర్తులు జస్టిస్ జె.శ్రీనివాసరావు, జస్టిస్ కె.శరత్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దమ్మపేట కోర్టులో నెలకొన్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దమ్మపేట కోర్టులో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, తీవ్రంగా ఉన్న కోర్టు ఉద్యోగుల కొరతను నివారించాలని వారు కోరారు. దమ్మపేటలో నూతనంగా సబ్ కోర్టు ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలని, అలాగే కోర్టు ఆవరణలో న్యాయదేవత విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తులకు విజ్ఞప్తి చేశారు. బార్ అసోసియేషన్ సభ్యుల వినతులపై జస్టిస్ జె.శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించారని ప్రతినిధులు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన వారిలో దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీమోహన్, జనరల్ సెక్రటరీ లక్కినేని నరేంద్రబాబు, హై కోర్టు న్యాయవాది పెనుబల్లి రమేష్,ట్రెజరర్ తామ బాలరాజు, గేమ్స్ సెక్రటరీ తీర్నతి సంజయ్ తదితరులు ఉన్నారు.

## జూలై 25 నాగన్న సంతాప సభను విజయవంతం చేయాలి

-అమ్మాపురంలో పోస్టర్ ఆవిష్కరణ
-భారీగా పాల్గొనాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పిలుపు

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :



హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జూలై 25న నిర్వహించనున్న కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను విజయవంతం చేయాలని కోరుతూ, తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో శుక్రవారం సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో సంతాప సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న మాట్లాడుతూ, కామ్రేడ్ అరుణోదయ నాగన్న మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఆదివాసీలు, గిరిజనులు, దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు, పేదరికం, మహిళలపై జరుగుతున్న దాడులు, సామాజిక అన్యాయాలను తన కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కల్పించిన గొప్ప ప్రజా కళాకారుడిగా నాగన్న సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. గోదావరి పరివాహక ప్రాంతంలో సాగిన ప్రతిఘటన ఉద్యమాల్లో ప్రజలను ఏకం చేస్తూ కీలక పాత్ర పోషించారని, ఉద్యమాల బలోపేతానికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ చిన్ననాటి నుంచి జీవిత చరమాంకం వరకు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఉద్యమ బాటలో నిలిచిన నాయకుడిగా నాగన్నను గుర్తు చేశారు. ప్రజా గాయకుడు అంటే నాగన్నలాగే ఉండాలని, ఆయన త్యాగం నేటి యువతకు దిక్సూచి, ప్రజా కళాకారులకు మార్గదర్శకమని తెలిపారు. జూలై 25న హైదరాబాద్‌లో జరిగే సంతాప సభకు పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చిర్రాయ కన్న, నక్క యాకన్న, దొనకే ఎల్లయ్య, రాములు, చంద్రయ్య, యాకమ్మ, రాజయ్య, భూలక్ష్మి, సోమయ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి







-ప్రతిరోజు మెనూ సక్రమంగా అమలు చేయాలి.
-జిపిఎస్ పాఠశాల చిన్నారులకు ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా చేయించాలి
-ఐటీడీఏ పీవో బి.రాహుల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 17

ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు చక్కటి విద్యాబోధనతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా ఆహారము వేడిగా ఉన్నప్పుడే అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సంబంధిత ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం నాడు సుజాతనగర్ మండలంలోని సర్వారం బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు, డార్మెటరీ రూమ్, స్టోర్ రూమ్, పరిసరాలు వంటశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాసేపు ఉపాధ్యాయుని పాత్ర పోషించి ప్రాథమిక స్థాయి విద్యార్థులతో ఉద్దీపకం వర్క్ బుక్ లోని గణితం మరియు ఆంగ్లంలో వివిధ రకాల పదాలను గుణకారాలు, బాగాహారాలను పిల్లల చేత బోర్డుపై వ్రాయించి ఇంగ్లీష్ వర్క్ బుక్ లోని పదాలను పిల్లల చేత చదివించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులలో ఇండ్లకు వెళ్లిన పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్ లోని కొన్ని పదాలు చతుర్వేదికలు, కూడికలు, తీసివేతలు, బాగాహారాలు చేయడంలో కాస్త వెనుక పడ్డట్టు కనిపిస్తున్నారని, ప్రతిరోజు వారికి హోంవర్క్ తో పాటు వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల చేత రాయించి చదివించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గత పదవ తరగతి ఫలితాల్లో ఈ పాఠశాలలో రిజల్ట్ తక్కువ శాతం వచ్చిందని, పదవ తరగతి విద్యార్థులను పరీక్షల చివరి 100 రోజుల వరకు వేచి ఉండకుండా విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే క్రమబద్ధమైన కార్యచరణ ప్రణాళికతో ప్రతిరోజు చదివేలా చూడాలని, విద్యార్థులు కూడా నిరంతర సాధన క్రమశిక్షణ లక్ష్యంతో కూడిన ప్రణాళికే అత్యుత్తమ ఫలితాలకు మార్గం సుమగమవుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ సంవత్సరం ఈ పాఠశాల పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులతో విద్యార్థులందరూ పాసయ్యేలా ఉపాధ్యాయులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు తీసుకోవాలని అన్నారు. అలాగే ఉన్నత విద్యా మరియు భవిష్యత్తు ఉద్యోగాల అవకాశాల కోసం ఇప్పటినుంచే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున పరిసరాలు అన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తాచెదారం పిచ్చి మొక్కలు సైడ్ కాలువలలో పూడికలు తీయించి వర్షపు నీరు బయటకు వెళ్ళిపోయేలా చూడాలని నీరు నిల్వ ఉండటం వలన దోమలు ప్రబలి విద్యార్థులు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ఏఎన్ఎం 24 గంటలు పిల్లలకు అందుబాటులో ఉండాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం సమయానుకూలంగా భోజనాలు పెడుతున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ టి డి ఓ చంద్రమోహన్, హెచ్ఎం సునీత, వార్డెన్ తారాచంద్ మరియు ఎస్ సి ఆర్ పి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మండల శివాలయ అభివృద్ధికి ఎండోమెంట్ ద్వారా రూ: 50 లక్షలు మంజూరు

-జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో
-బీజేపీ నాయకుల హర్షం

గూడూరు మండల ప్రతినిధి:- జులై 17.
(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా శుక్రవారం రోజున గూడూరు మండలంలోని శివాలయ అభివృద్ధి కోసం ఎండో మెంట్ ద్వారా జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్, 50 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించడం హర్షణీయమైన విషయమని భారతీయ జనతా పార్టీ నాయకులు పేర్కొన్నారు .ఈ సందర్భం గా నిధుల మంజూరుకు చేయించినందుకు గాను, జాతీయ ఎస్టి కమిషన్ నెంబర్ జాటు హుస్సేన్ నాయక్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా, మండల నాయకులు, పార్టీ శ్రేణులు కలిసి శివాలయాన్ని సందర్శించి, స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు





నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన జాటోత్ హుస్సేన్ నాయక్ గారికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఈ నిధులతో శివాలయ అభివృద్ధి పనులు వేగవంతమై భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటు లోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తు లో కూడా ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. అనంతరం శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయానికి కూడా ఈరోజు ఎండోమెంట్ ద్వారా సర్వే చేయించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు చెల్పూరి వెంకన్న, రాష్ట్ర నాయకులు రాంబాబు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మేరుగు మల్లయ్య గౌడ్, జిల్లా నాయకులు చెల్పూరి శ్రీశైలం, మోతిలాల్ నాయక్, సుధాకర్, పడాల నాగరాజు, కోరే అనిల్, వార్డు సభ్యులు మైబు శ్రీనివాస్, వినోద సురేష్ మండల నాయకులు, ఎలాగం రవి, మండల ప్రధాన కార్యదర్శి నల్గొండ అనిల్, హరి దాస్, శాంతమ్మ, మహేష్, శ్యామ్ పార్టీ కార్యకర్తలు భక్తులు పాల్గొని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# సైబర్ నేరాలపై ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి







-సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సాక్ష్య వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలి.
-సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 18

వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ముందుగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుంచి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల సంరక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల షెడ్‌ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల నమోదు, దర్యాప్తు సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా అప్‌డేట్ చేయాలని, సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సాక్ష్య అందుబాటులో ఉన్న సాంకేతిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచిం చారు. పోలీస్ స్టేషన్‌లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిరంతరం సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్--100కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి వేగంగా చేరుకుని బాధితులకు అండగా నిలవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీతో పాటు అధికారులు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, సీఐ ఆర్. వెంకటేశ్వర్లు, ఎస్సై రమాదేవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాములు కుటుంబానికి పద్మశాలి సంఘం ఆర్థిక సహాయం



పాపన్నపేట,జూలై 17:(తెలంగాణ పత్రిక)

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాపన్నపేటకు చెందిన మరెల్లి రాములు అంత్యక్రియల నిమిత్తం నిరుపేద కుటుంబానికి తమవంతు సహాయంగా మానవత దృక్పథంతో పాపన్నపేట చేనేత సంఘం అధ్యక్షులు కొడుపాక విట్టల్,ఉపాధ్యక్షులు పల్లె సంగమేశ్వర్,ప్రధాన కార్యదర్శి కొడుపాక వెంకటేశం చేనేత సంఘం డైరెక్టర్లు తరపున రూ. 3000/- పాపన్నపేట పద్మశాలి కులదైవం తరుపున తూర్పు నాగేశ్వర్, కొడుపాక శివశంకర్ కులస్థుల తరుపున రూ. 2000 /- లు మొత్తం రూ. 5000/- రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో పాపన్నపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వళ్ళందేశి శ్రీనివాస్,పడిగే కిష్టయ్య,తూర్పు రాములు, తూర్పు రాము తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి



పాపన్నపేట, జూలై 17:(తెలంగాణ పత్రిక)

ద్విచక్రవాహనాన్ని టిప్పర్ డికోనగా చికిత్స పొందుతు వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పాపన్నపేట పోలీసులు, కుటింబీకుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపల్లి గ్రామనికి చెందిన బ్యాగరి దుర్గయ్య(75)వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగితున్నాడు.గత మంగళవారం ఎల్లపూర్ లో పని ఉందని ద్విచక్రవాహనం మొపేడ్ పై న్యాత వెంకటేశం ను తీసుకొని వెళ్లి ఎల్లపూర్ లో పని ముగించుకొని తిరిగి స్వగ్రమైన కొత్తపల్లి వస్తున్న క్రమంలో శానాయిపల్లి గ్రామ శివారులో వెనకనుండి అతివేగంగా వచ్చిన టిప్పర్ టిఎస్ 08యు జె 9679గల టిప్పర్ లారీ డి కొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో ఈవిషయం గమనించిన స్థానికులు వెంటనే 108వాహనం, పోలీసులకు సమాచారం అందివ్వడంతో 108సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా మృతుడు దుర్గయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించగా గత రెండు రోజులుగా చికిత్స పొందుతు గురువారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడి భార్య లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 17

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పోలీసు శాఖ ఆధ్వర్యంలో అక్రమంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) బియ్యం తరలింపుపై చేపట్టిన వాహన తనిఖీలలో పోలీసులు ఒక ఆటోను పట్టుకుని సుమారు 3 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు గురువారం రోజున లక్ష్మీపూర్ తండా శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా టీఎస్23 టి9899 నంబరు గల ఆటోను అనుమానాస్పదంగా ఆపి తనిఖీ చేశారు. తనిఖీలో ఆటోలో 6 బస్తాల ప్రభుత్వ ప్రజా పంపిణీ (పిడిఎస్) బియ్యం (సుమారు 3 క్వింటాళ్లు) లభించాయి బియ్యం రవాణాకు సంబంధించి సరైన పత్రాలు చూపించలేకపోవడంతో మోతే తిరుపతి (30) ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామానికి చెందిన నిందితుడని అదుపులోకి తీసుకుని విచారించగా రేషన్ కార్డు లబ్ధిదారుల నుంచి అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని సేకరించి, ఆటో ద్వారా కోళ్ల ఫారాలు వలస కార్మికులకు విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు అంగీకరించాడు పోలీసులు టీఎస్23 టి 9899 నంబరు గల ఆటోతో పాటు 6 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలుపుతూ ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేయడం, విక్రయించడం లేదా అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరం. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్నట్లయితే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా డయల్-100కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఎస్సై శ్రీకాంత్ కోరారు.

# కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన డీఎంహెచ్‌వో డా. జ్ఞానేశ్వర్

-వర్షాకాల ఆరోగ్య జాగ్రత్తలు, హెచ్‌పీవీ టీకా, నులిపురుగుల నివారణ, బాల్యవివాహాల నివారణపై విద్యార్థినులకు అవగాహన

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూలై 17 (తెలంగాణ పత్రిక):





వెల్దుర్తి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌వో) డా. జ్ఞానేశ్వర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ప్రత్యేకంగా సమావేశమై వర్షాకాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో జలుబు, జ్వరం, దగ్గు, నిమోనియా, డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, విరేచనాలు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అందువల్ల కలుషితమైన ఆహారం, నీరు తీసుకోకుండా ఎప్పుడూ వేడి ఆహారం, మరిగించి చల్లార్చిన స్వచ్ఛమైన తాగునీటినే ఉపయోగించాలని సూచించారు. ఆహార పదార్థాలను మూతపెట్టి ఉంచడం, ఈగలు, దోమలు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవడం, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. జలుబు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని తెలిపారు. తుమ్మేటప్పుడు, దగ్గేటప్పుడు నోరు, ముక్కును చేతి రుమాలు లేదా మోచేతితో కప్పుకోవాలని సూచించారు. 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు హెచ్‌పీవీ (హ్యూం) టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని, ఈ టీకా వల్ల భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు పలు ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుందని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 70 శాతం హెచ్‌పీవీ టీకా కార్యక్రమం పూర్తైందని, మిగిలిన వారికి కూడా తల్లిదండ్రుల సహకారంతో టీకాలు అందజేస్తామని తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే మాప్-అప్ కార్యక్రమం రోజున ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. చదువులు పూర్తయ్యే వరకు విద్యపై దృష్టి పెట్టాలని, ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడిన తర్వాతే వివాహం గురించి ఆలోచించాలని అన్నారు. ముఖ్యంగా 21 సంవత్సరాల వయస్సు దాటిన తర్వాతే వివాహం చేసుకోవడం మంచిదని సూచించారు. చిన్న వయస్సులో వివాహం, గర్భధారణ వల్ల రక్తహీనత, తల్లి-శిశువుల ఆరోగ్య సమస్యలు, తక్కువ బరువుతో శిశువులు జన్మించడం వంటి అనేక ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. అనంతరం హాస్టల్ గదులు, వంటగది, ఆహార నిల్వ గది, తాగునీటి వసతులు, వాష్‌రూములు, మురుగునీటి కాలువలు, పాఠశాల ఆవరణను పరిశీలించారు. విద్యార్థినులకు అందించే ఆహార నాణ్యత, ఫుడ్ హైజీన్, పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ చర్యలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష ప్రిన్సిపల్ ఫాతిమా బేగం హాస్పటల్ సూపర్వైజర్ జిలాని ఏఎన్ఎం పద్మ మరియు కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# జూలై 25న శ్రీశ్రీశ్రీ బల్లికొండ స్వామి ఆరాధన మహోత్సవం

-గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ ఆధ్వర్యంలో

గూడూరు మండల ప్రతినిధి:- జులై 17.
(తెలంగాణ పత్రిక):-





మహబూబాబాద్ జిల్లా, శ్రీరస్తు! శుభమస్తు!! శ్రీశ్రీశ్రీ బల్లికొండ స్వామినే నమః వరుణ దేవాయనమః స్వస్తిశ్రీ పరాభవ నామ సం॥ర ఆషాడ శు॥ ఏకాదశి శనివారం: 25-07-2026 రోజున "గ్రామ దేవుళ్ళ' అయిన శ్రీశ్రీశ్రీ బల్లికొండ స్వామి ఆరాధన మహోత్సవము. సాక్షాత్తు విష్ణువు అంశనుండి వెలువడిన కొండలపై కొలవు దీరిన శ్రీ శ్రీ శ్రీ బల్లికొండ స్వామిని పూర్వకాలము నుండి కొలుచుకోవడం ప్రతి సంవత్సరము మన ఆనవాయితిగా ఉంది. సకాలంలో వర్షాలు పడకపోయినా, సకాలంలో వర్షాలు పడాలని, రైతులు, గ్రామ ప్రజలు పూజించుకుంటె వర్షాలు పడుతాయని నమ్మిక. కావున గ్రామ ప్రజలందరు శ్రీశ్రీశ్రీ బల్లికొండ స్వామిని వేడుకోని, స్వామి వారి అనుగ్రహాన్ని పొంది, సకాలంలో వర్షాలు పడి, పాడి పంటలు సమృద్ధిగ ఉండాలని, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ కొమ్మాలు నాయక్ ఉపసర్పంచ్ చంటి స్వామి, గ్రామ ప్రజలు, పెద్దల నిర్ణయం మేరకు శ్రీశ్రీశ్రీ బల్లికొండ స్వామి ఆరాధన మహోత్సవమును, జులై నెల 25వ తారీఖున జరుపుటకు నిశ్చయించడమైనది. కావున గూడూరు మండల మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని, గ్రామ దేవతలు అయిన శ్రీశ్రీ శ్రీ బల్లికొండ స్వామి వారి ఆరాధన మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# మధ్యాహ్న భోజన కార్మికురాలు నాగమణిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి:సీఐటీయూ డిమాండ్

తెలంగాణ పత్రికా దమ్మపేట జూలై 17




దమ్మపేట: పాఠశాలల్లో విద్యార్థులకు అష్టకష్టాలు పడి నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తూ, వారిని కంటికి రెప్పలా చూసుకునే వంట కార్మికులను అకారణంగా విధుల నుంచి తొలగించడం అన్యాయమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించవద్దని, వారి స్థానంలో కొత్తవారిని నియమించవద్దని కోరుతూ దమ్మపేట ఎంఈఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ, మండలంలోని నాయుడుపేట పాఠశాలలో గత 12 ఏళ్లుగా వంట కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న నాగమణిని కొందరు గ్రామస్తులు అడ్డుకుని బలవంతంగా విధుల నుంచి తొలగించడం దుర్మార్గమని ఆరోపించారు. ఈ విషయంపై ఎంఈఓ జగపతికి పలుమార్లు వినతిపత్రం ఇచ్చినా స్పందన లేదని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికురాలిని విధుల నుంచి తొలగించాలంటే ఆమె నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు హాని జరిగినట్లు నిర్ధారణ కావాలని, సంబంధిత ఎంఈఓతో కూడిన కమిటీ విచారణ జరిపిన తర్వాతే చర్యలు తీసుకోవాలని నిబంధనలు ఉన్నాయని తెలిపారు. అలాంటిది ఎలాంటి విచారణ లేకుండా, కొందరి ఒత్తిళ్లకు తలొగ్గి నాగమణిని తొలగించడం ఏ నిబంధన ప్రకారం జరిగిందో అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విధుల నుంచి తొలగించిన నాగమణిని వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ ధర్నాలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ, సత్యవతి, ఈశ్వరమ్మ, పార్వతి, వెంకటలక్ష్మి, భూదెమ్మ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన కాట ప్రతిభ పరామర్శించిన ప్రముఖులు

మంగపేట, జూలై 17:(తెలంగాణ పత్రిక)




తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థాపకులు పగిడిపెల్లి వెంకటేశ్వర్లు కుమార్తెను ఈరోజు పలువురు ప్రముఖులు పరామర్శించి, ఆమెకు మనోధైర్యం కల్పించారు. సుమారు పది రోజుల క్రితం జరిగిన వాహన ప్రమాదంలో ఆమె కాలు విరిగి, శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పి.ఎన్.డి ఫుడ్స్ నిర్దేశకురాలు (డైరెక్టర్) కాట ప్రతిభ ని, తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రయ్యలతో పాటు పలువురు సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి పూజారి సురేందర్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, సబ్ డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా సామాజిక మాధ్యమ బాధ్యులు కర్రి నాగేంద్రబాబు పాల్గొన్నారు.వీరితో పాటు అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు పగిడిపెల్లి వెంకటేశ్వర్లు (మాజీ ఆత్మ అధ్యక్షులు, మాజీ సర్పంచ్), మైప లాలయ్య, బోడ బొర్రయ్య, జంగం బాను, ఎల్.పి.రవి, బసరికాని నాగార్జున, బోడ పుల్లయ్య, జాడి నర్సింహా రావు, మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దాసరి ఎల్లయ్య (మంగపేట), దాసరి బుజ్జి (కమలాపురం), సంఘం సలహాదారులు మోహనరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, మైనారిటీ సంఘం అధ్యక్షులు హైదయాతుళ్ళ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరెళ్ల ఘటన బాధితుడు గంధం గోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన

-యువచైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ సేనాపతి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 17, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం నేరాల గ్రామంలో నేరెళ్ల ఘటనలో పోలీసుల చిత్రహింసలకు గురైన బాధితుడు గంధం గోపాల్ అకాల మరణం పట్ల యువచైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ సేనాపతి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం గంధం గోపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ సేనాపతి మాట్లాడుతూ, గంధం గోపాల్ ఆరోగ్య చికిత్స కోసం కుటుంబ సభ్యులు భారీగా అప్పులు చేయడంతో పాటు ఇల్లు కూడా అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి ఆ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువచైతన్య దీపం ఫౌండేషన్ కోనరావుపేట అధ్యక్షుడు షేక్ నజీర్, వేములవాడ పట్టణ కార్యవర్గ సభ్యుడు తర్రె విష్ణు గురు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



తానూర్:17జూలై(తెలంగాణ పత్రిక)



మండలంలో గ్రామాభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం ఐదు వ్యవసాయ కుంటల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఎంపీడీవో శ్రీధర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నిర్వహించిన సమీక్ష సమావేశంలో వీబీజి రామ్ జీ పనుల పురోగతి, ఐహెచ్ హెచ్‌ఎల్ మంజూరులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వేతనాల చెల్లింపులపై చర్చించారు. ఏవో మనీషా మాట్లాడుతూ నీటి సంరక్షణకు, వ్యవసాయ కుంటలు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాల ప్రాముఖ్యతన వివరించారు. వర్షాకాల పారిశుధ్య నిర్వహణ, గృహ ప్రాంగణాల్లో మొక్కల పెంపకంపై ఎంపీఓ అమీర్ ఖాన్ అవగాహన కల్పించారు. సమావేశం అనంతరం ఇటీవలి మృతి చెందిన బోరిగాం సర్పంచ్ పల్లె జ్యోతి మృతి పట్ల అధికారులు సంతాపం తెలిపారు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ,ఏఈ,(గృహ నిర్మాణం), సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తం అందజేత

-రక్తదాతలు ప్రాణదాతలే
-రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త,ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

కామారెడ్డి, జులై 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై స్రవంతి (50) కి ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అల్లే అనిల్ కుమార్ మానవతా దృక్పథంతో స్పందించి రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తా కొరత వల్ల సకాలంలో రక్తం దొరకక ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారని ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తున్న మరి యువత రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు. తోటి వారికి సహాయం చేయాలని మంచి ఆలోచనతో ముందుకు వచ్చిన రక్తదాతకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికం శంకర్ గౌడ్,అంకం బాలకిషన్ లు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ సుందరీకరణలో భాగంగా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన




-భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//జులై 17:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లైఓవర్ అండర్‌గ్రౌండ్ సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న పార్క్ ప్రాంగణంలో నూతన పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, మిర్యాలగూడ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. ఫ్లైఓవర్ అండర్‌గ్రౌండ్ ప్రాంతాన్ని ప్రజలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన విశ్రాంతి ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు సుందరీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. పార్క్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం ఎంతో అవసరమని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు..అలాగే పార్క్ ప్రాంగణంలో మహిళాశక్తి క్యాంటీన్ తో పాటు పేద ప్రజలకు ఆకలి తీర్చేందుకు 5రూపాయల భోజన క్యాంటిన్ కూడా ఏర్పాటు చేస్తునట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ వార్డు సభ్యులు

కామారెడ్డి ,జూలై 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ మరియు వార్డు సభ్యుడు బండ శ్రీను ఎమ్మెల్యే మదన్ మోహన్‌లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఎఈ సందర్భంగా పార్టీలో చేరిన భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు ఆయన వెల్లడించాడు, గత 20



సంవత్సరాలుగా ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, కానీ ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో ఇప్పుడు అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాపాలన, అభివృద్ధి కార్యక్రమాలు తమను కాంగ్రెస్ పార్టీలో చేరేలా చేశాయని పేర్కొన్నారు.భూంపల్లి గ్రామానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి నిధులు, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళా సంఘ భవనం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు అందాయని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లి కార్జున్

కామారెడ్డి ,జూలై 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లానిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామానికి చెందిన జంజూరి దినేష్ , జంజూరి రమేష్ ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలుసుకున్న కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ శుక్రవారం గోర్గల్ గ్రామానికి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలను ఓదార్చిన ఆయన, ఈ విషాద ఘటన పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, వారి కుటుంబాలకు ఈ తీరని లోటును భరించే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు



కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి అవసరమైన సహాయ సహకారాల కోసం తన వంతు కృషి చేస్తానని ఏలే మల్లికార్జున్ హామీ ఇచ్చారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని నివాళులర్పిస్తూ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి లక్ష్మణ్ గారి తల్లి గోలి గంగమణి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోలి గంగమణి కి నివాళు లర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొని మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## షబ్బీర్ అలీని కలిసిన మాచారెడ్డి మండల సర్పంచులు

కామారెడ్డి , జులై 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీనివాసంలో కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాచారెడ్డి గ్రామ సర్పంచ్ శ్రీ సంతోష్ రెడ్డి గారిని మాచారెడ్డి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా మండలంలోని సర్పంచులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో షబ్బీర్ అలీ గారు ఆయనకు అభినందనలు తెలియజేసి, విజయవంతంగా బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం మాచారెడ్డి మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి, ప్రజా సమస్యలను సర్పంచులు షబ్బీర్ అలీ గారి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ఓర్పుగా విన్న ఆయన సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు ప్రజలతో నిరంతరం మమేకమై గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు గారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసిలాల్,



సర్పంచులు కేతావత్ కాంలు, కేలోత్ పద్మ స్వామి, మాలోత్ వసంత శివాలాల్, మాలోత్ సంతోష్, బానోత్ శ్రీరామ్, మాలోత్ రుక్కి చంద్రునాయక్, భూక్యా రాజవ్వ, మరుపాక అంజమ్మ లక్ష్మీరాజం, లావణ్య రాజకుమార్, అనిల్, బన్నీ, సంతోష్ రెడ్డి, లక్ష్మి మల్లారెడ్డి, మమత రమేష్ రెడ్డి, సునీత శంకర్, శిల రవికుమార్, మాన్ సింగ్, సదర్, శ్రీనివాస్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎడ్ల నరేష్ సన్మాన కార్యక్రమంలి



మంగపేట,జూలై17 (తెలంగాణ పత్రిక)

మంగపేట మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ములుగు జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన ఎడ్ల నరేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం, వ్యవస్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆక రాధాకృష్ణ, గౌరవ సలహాదార్లు పూజారి సురేందర్ బాబు, చాదా మల్లయ్య, సయ్యద్ హుస్సేన్, హైదయతుల్లా, చౌలం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వీరితో పాటు సీనియర్ నాయకులు మైప లాలయ్య, బోడ బొర్రయ్య, కర్రి నాగేంద్ర బాబు, ఎల్.పి. రవి, బసరికాని నాగార్జున, దాసరి బుజ్జి, దాసరి ఎల్లయ్య, బోడ పుల్లయ్య, మూగల చంటి, దాసరి ముతయ్య మరియు ఇతర మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నవోదయ,సైనిక్ స్కూల్ లను మంజూరు చేయాలని వినతి



ముధోల్:17జూలై(తెలంగాణ పత్రిక)

నవోదయ,సైనిక్ స్కూల్ లను నిర్మల్ జిల్లాలో మంజూరు చేయాలని జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్నకు శుక్రవారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్, స్టేట్ కన్వీనర్ గాడేకర్ మహేశ్వర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మల్ జిల్లాలో సైనిక్, నవోదయ స్కూల్ లను మంజూరు చేసినట్లయితే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అదేవిధంగా ముధోల్ ఎస్సీ బాలికల హాస్టల్ అద్దే భవనంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే నూతన భవనాన్ని మంజూరు చేయాలన్నారు. ముధోల్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మేనేజ్మెంట్ ఎస్సీ హాస్టల్ ఏర్పాటు చేసినట్లయితే విద్యార్థులకు దూర భారం తగ్గుతుందని కోరారు. ఈ సందర్భంగా డి ఈవో సానుకూలంగా స్పందించి మంజూరయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## గర్గుల్ పాఠశాలను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారి



కామారెడ్డి, జూలై 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జి. విక్రమ్ గార్గుల్ జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు భోజనం తయారు చేసేటప్పుడు మంచి పరిశుభ్రతా పద్ధతులను పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ భిక్నూర్ లోని అనేక ధాబా హోటళ్లు మరియు రెస్టారెంట్లను కూడా సందర్శించారు. ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన పాడైన ఆహారాన్ని ధ్వంసం చేశారు మరియు రెస్టారెంట్ యజమానులకు పరిశుభ్రతను పాటించాలని, సరైన పెస్ట్ మేనేజ్‌మెంట్ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ప్రతి ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్ కలిగి ఉండాలని/పొందాలని ఆదేశించారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరు కలిగి ఉండాలి



ముధోల్:17జూలై(తెలంగాణ పత్రిక)

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు ను కలిగి ఉండాలని ముధోల్ తహ సిల్దార్ శ్రీలత అన్నారు. శుక్రవారం మండలంలోని రువ్వి గ్రామపం చాయతీ కార్యాలయంలో కొనసా గుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను ఆమె పరిశీలించి మాట్లాడారు. సర్ ప్రక్రియను 100 శాతం పూర్తయ్యే విధంగా చూడాలని బిఎల్ఓలకు సూచించారు. ఓటు ప్రజాస్వామ్యం లో ఆయుధంలాంటిదన్నారు. అంతకుముందు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ పై ఉప సర్పంచ్ సర్దార్ కునాల్ ఆధ్వర్యం లో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిజేఎస్ నియోజకవర్గ ఇంచార్జీ సర్దార్ వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, జిపిఓ లక్ష్మి, బిఎల్ శోభ తదితరులు పాల్గొన్నార్ణు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

-పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ



జగిత్యాల జులై 17 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్ తో ప్రజల మద్దతు కూడగట్టాలని,టీ ఎస్పీ పీ ఎస్ ఈయు ఆధ్వర్యంలో నిర్వహించనున్న జనజాగరణ బస్సు యాత్రకు మద్దతుగా స్థానిక ఓల్డ్ హైస్కూల్ జగిత్యాల్లో గోడ పత్రికను పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆవిష్కరించారు. టీఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ చేపట్టిన బస్సు యాత్ర తెలంగాణలోని అన్ని జిల్లాల గుండా జరుగుతుందని, మన జగిత్యాల జిల్లాలో ఈనెల 25, 26 తేదీలలో జన జాగరణ బస్సు యాత్రకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయ ఉద్యోగులు హాజరై మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సిపిఎస్ ఈ యు నాయకులు గంగాధరి, మహేష్,మహేష్ గౌడ్,భోగ శ్రీనివాస్, పిఆర్టియు టి ఎస్ నాయకులు ఏవియన్ రాజు, వెంకటేశం,చంద్ర ప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వసంత, శ్రీదేవి, విద్యాదేవి, పద్మ, అనుజ, మాధవి, రమాదేవి, విజయ, అనిల్ రావ్, శ్రీధర్, వెంకటేశ్వరరావు, పరమేశ్వర్, సునీల్, రాజ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. క్రాంతి కుమార్ ఆకస్మిక తనిఖీ

-వాజేడు తెలంగాణ పత్రిక ప్రతినిధి కీసరి ప్రసాదు.
-వాజేడు మండల కేంద్రంలో ని
-ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ
-డా. క్రాంతి కుమార్ గారు పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.



జులై 17 తెలంగాణ పత్రిక

ఈ సందర్భంగా చెరుకూరు ఉప ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలు, రికార్డుల నిర్వహణ, తల్లి-శిశు ఆరోగ్య సేవలు, వ్యాధి నియంత్రణ కార్యక్రమాలు, గ్రామస్థాయిలో అందిస్తున్న ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలు, పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఆరోగ్య కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అలాగే జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎవశీ/హబశీ నరసింహారావు గారు వేణుగోపాలకృష్ణ జూప్తషి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
-జాబితా ఖరారైన వెంటనే రుణాలు మంజూరు చేయాలి.
-పాడి పశువుల కొనుగోలుకు ఎస్ఓపీ ఖరారు చేసి ప్రతి మండలంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జులై 18 తెలంగాణ పత్రిక




ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలులో పరిపాలనా వ్యయాలను నియంత్రిస్తూ, నాణ్యత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల జాబితా ఖరారైన వెంటనే సంబంధిత కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రుణాలు మంజూరైన వెంటనే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. ప్రతి వారం 25 మంది లబ్ధిదారులకు మొత్తం 50 పాడి పశువులను కొనుగోలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని, అదే సమయంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. పరిపాలనా వ్యయాలను నియంత్రించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్న కలెక్టర్, సాధారణ పశువుల కొనుగోళ్లకు అమలు చేస్తున్న పరిపాలనా వ్యయ విధానాన్నే ఇందిరా మహిళా డెయిరీ పథకం పశువుల కొనుగోలులోనూ అనుసరించాలని, వ్యయాలకు ఒక ప్రామాణిక విధానాన్ని రూపొందించి నిర్ణీత పరిమితికి మించి ఖర్చు చేయరాదని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమాల్లోనే పాడి పశువుల కొనుగోలు తేదీలు, కొనుగోలు విధానం, లబ్ధిదారుల బాధ్యతలు, అనుసరించాల్సిన నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.డి. ముజాహిద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, ఎంపీడీవోలు, ఏపీఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలి

-జహీరాబాద్ఎంపీ సురేష్ షెట్కర్

కామారెడ్డి , జులై 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)






ప్రభుత్వ పథకాల అమలులో సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జహీరాబాద్ఎంపీ సురేష్ షెట్కర్ చెప్పారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దిశ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు, జిల్లా దిశా కమిటీ చైర్మన్ సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో అందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వ్యవసాయం, నీటిపారుదల, రహదారులు, రహదారి భద్రత, బ్యాంకింగ్, విద్య, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి, కిసాన్ క్రెడిట్ కార్డులు, పంట బీమా, ఇతర ఆర్థిక సహాయ పథకాల అమలును మరింత వేగవంతం చేయాలని పేర్కొన్నారు. జాతీయ రహదారులపై రహదారి ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలను పటిష్టం చేయాలని, తాగునీరు, సాగునీటి సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి, అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఆరుతడి పంటలపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రతి ఒక్కరికి ఉపాధి లభించేలా క్షేత్రస్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి తనవంతుగా సహకారం అందించి అభివృద్ధి పనులను వేగవతానికి కృషి చేస్తానని, ప్రజలకు కావలసిన మౌలిక వసతులను సంబంధిత శాఖ అధికారులు కల్పించాలన్నారు. అనంతరంజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు చేసిన సూచనలను సంబంధిత శాఖలు కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయాలని, శాఖల మధ్య సమన్వయం పెంపొందించి అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర. మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి. అదనపు కలెక్టర్ విక్టర్ అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ యన్ వై గిరి. డి ఆర్ డి ఏ దామోదర్ రెడ్డి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి

-భూగర్భ జలాల సంరక్షణకు చర్యలు చేపట్టాలి:
-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూలై 17 (తెలంగాణ పత్రిక)



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఇందిరమ్మ ఇండ్లు, భూగర్భ జలాల సంరక్షణ చర్యలు, తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. మండలాల వారిగా ఆయా దశల్లో ఉన్న ఇండ్ల నిర్మాణాలు, లబ్ధిదారులకు అందించిన ఆర్థిక సహాయం, తదితర వివరాలను అధికారులను అడిగారు. ఎంపీడీవోలు తప్పనిసరిగా రోజువారిగా పంచాయతీ కార్యదర్శులతో ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించాలన్నారు. ఇండ్ల నిర్మాణ విషయంలో అధికారులు అలసత్వం వహించరాదని తెలిపారు. భూగర్భ జలాల పెంపులో భాగంగా ఫాం పాండ్స్, తదితర రైన్ వాటర్ రిచార్జింగ్ నిర్మాణాలు చేపట్టాలన్నారు. వర్షపు నీటిని సంరక్షించి, భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రైన్ వాటర్ రిచార్జింగ్ నిర్మాణాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులపల్లి నూతన ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన సురేష్ యాదవ్

మాడుగులపల్లి// నల్గొండ//జూలై 17:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం నూతన ఎస్ఐగా సురేష్ యాదవ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ పనిచేసిన కృష్ణయ్య విఆర్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో సురేష్ యాదవ్ బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అక్రమ ఇసుక రవాణా,మత్తు పదార్థాల వంటి వాటిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. అనంతరం నూతన ఎస్సై కి పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

# అప్పుల బాధతో వ్యక్తి మృతి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 17



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గంద్యదపు స్వామి వయస్సు 30 సంవత్సరాలు అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు భార్య భవాని ఫిర్యాదు మేరకు, ఆమె భర్త గంద్యదపు స్వామి (37) సుమారు ఐదు సంవత్సరాల క్రితం కుటుంబంతో కలిసి ఇంటిని నిర్మించుకుని, గృహ నిర్మాణం కోసం హౌసింగ్ లోన్‌తో పాటు బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి ప్రైవేట్ ఫైనాన్స్ రుణం తీసుకున్నాడు ఇటీవల సరైన ఉపాధి లేకపోవడంతో రుణాలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ మద్యానికి బానిసయ్యాడు మద్యం మత్తులో గతంలో పలుమార్లు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంటానని ప్రయత్నించగా కుటుంబ సభ్యులు అడ్డుకున్నట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొంది వివరాల్లోకి వెళితే 11-7-2026 రోజున రాత్రి సుమారు 11:45 గంటలకు మద్యం సేవించి ఇంటికి వచ్చిన స్వామి తన భార్య తన తల్లితో గొడవపడడంతో వారు భయపడి పక్కింట్లో నిద్రించారు అనంతరం 17-07-2026 ఉదయం సుమారు 05:00 గంటలకు మృతుడి భార్య, తల్లి పిల్లలు ఇంటికి వచ్చి చూడగా, ఇంటి రేకుల షెడ్డు లోని ఇనుప రాడ్డుకు ఉరివేసుకొని మృతి చెందిన స్థితిలో స్వామి కనిపించాడని మృతుడి భార్య తల్లి తెలిపారు వారు తెలిపిన వివరాల మేరకు, మృతుడు ఆర్థిక ఇబ్బందులు మద్యానికి బానిస కావడం వల్ల మనస్తాపానికి గురై తనకు తానుగా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని, అతని మరణంలో ఎవరిపైనా ఎటువంటి అనుమానం లేదని పేర్కొన్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు

# ఎల్‌నినో ప్రభావం.. రైతులకు ప్రత్యామ్నాయ పంటలే వరం

**-అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయానికి శాస్త్రీయ సాగు మార్గమే శ్రేయస్కరం**
**-వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ**

నంగునూరు, జులై 17(తెలంగాణ పత్రిక):





ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సిద్దిపేట జిల్లా నంగునూరు వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) సాయి వర్మ సూచించారు. వర్షాభావ పరిస్థితులను సవాలుగా కాకుండా అవకాశంగా మలుచుకుని తక్కువ నీటితో అధిక దిగుబడులు ఇచ్చే పంటలను ఎంపిక చేసుకుంటే రైతులు నష్టాలను అధిగమించి మెరుగైన ఆదాయాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సిద్ధన్నపేట గ్రామ రైతులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సాయి వర్మ మాట్లాడుతూ వాతావరణ మార్పుల నేపథ్యంలో వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అవలంబించడం అత్యంత అవసరమని తెలిపారు. ముఖ్యంగా తక్కువ వర్షపాతం నమోదవుతున్న ప్రాంతాల్లో నీటి వినియోగాన్ని తగ్గించే పంటల సాగు రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో మొక్కజొన్న, కందులు, పెసర్లు, మినుములు, జొన్నలు, సజ్జలు వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను రైతులు ఎంపిక చేసుకోవాలని సూచించారు. నేల స్వభావం, అందుబాటులో ఉన్న నీటి వనరులు, మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పంటలను సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చని వివరించారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న సాంకేతిక సూచనలను రైతులు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు, వర్షపాతం అంచనాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వ్యవసాయ కార్యకలాపాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. పంటల ఎంపికలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. వ్యవసాయ అధికారులను సంప్రదించి సరైన మార్గదర్శకాలను పొందవచ్చన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. బిందు సేద్యం(డ్రిప్ ఇరిగేషన్), తుంపర సేద్యం (స్ప్రింక్లర్ ఇరిగేషన్) వంటి సూక్ష్మ నీటి పారుదల పద్ధతులను వినియోగించాలని చెప్పారు. దీనివల్ల సాగు నీరు వృధా కాకుండా పొదుపు అవుతుందని తెలిపారు. పంటల దిగుబడి పెరుగుతుందని తెలియజేశారు. సేంద్రియ ఎరువుల వినియోగం, నేల పరీక్షలు, సమతుల్య ఎరువుల యాజమాన్యంతో పంటల ఉత్పాదకతను మరింత పెంచవచ్చునని తెలిపారు. వర్షాలు ఆలస్యం అయ్యాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళికను మార్చుకుంటే నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. వ్యవసాయం ప్రకృతిపై ఆధారపడినప్పటికీ, శాస్త్రీయ సలహాలు, ఆధునిక సాగు పద్ధతులను అనుసరించడం వల్ల రైతులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా మెరుగైన ఫలితాలను సాధించవచ్చని ధీమా వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమమే వ్యవసాయ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పంటల సాగుకు సంబంధించిన ఏవైనా సందేహాలు ఉంటే స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనితా రెడ్డి, రైతులు బెదురు తిరుపతి, పరకాల సంజీవ రెడ్డి, పంగ నరసింహా రెడ్డి, వంగర మల్లారెడ్డి, కత్తుల రణదీప్ రెడ్డి, ఎన్న రాజయ్య, బొల్లు రాజమల్లయ్య, గజ్జెల మధుసూధన్ రెడ్డి, పరకాల రాజశేఖర రెడ్డి, పంచాయతీ కారోబార్ పరకాల కనకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

**-పాపన్నపేటలో విషాద ఛాయలు**

పాపన్నపేట,: జులై 17:(తెలంగాణ పత్రిక)






జీవనోపాధి కోసం జీవాలను (మేకలు/గొర్రెలు) విక్రయిస్తూ కుటుంబాలను పోషిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఘోర రోడ్డు ప్రమాదంలోమృతిచెందడంతో పాపన్న పేట మండల కేంద్రంలో తీవ్ర విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రానికి చెందిన చిన్నకటికే రషీద్ (46), మరెల్లి రాములు (50), చిన్నకటికే గౌస్ గురువారం రాత్రి సుమారు 70 జీవాలను నాలుగు చక్రాల గూడ్స్ వాహనంలో ఎక్కించుకుని హైదరాబాద్‌లోని చంగిచర్ల జీవాల మార్కెట్‌కు బయలుదేరారు. మధ్యలో కీసరగుట్టటోల్‌గేట్సమీపానికి చేరుకున్న అనంతరం డ్రైవర్ రాములుకు నిద్ర రావడంతో వాహనాన్ని రహదారి పక్కన నిలిపారు. అనంతరం రషీద్, రాములు వాహనం ముందు భాగం వద్ద కింద నిద్రించగా, గౌస్ వాహనం లోపలే విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో అర్ధరాత్రి సమయంలో అతి వేగంగా వచ్చిన గుర్తుతెలియని లారీ నిలిపి ఉంచిన గూడ్స్ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో గూడ్స్ వాహనం ముందుకు దూసుకెళ్లి కింద నిద్రిస్తున్న రషీద్, రాములిపైకి ఎక్కింది. అనంతరం లారీ కూడా వారి మీదుగానే వెళ్లిపోవడంతో ఇద్దరూ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. వాహనం లోపల నిద్రిస్తున్న గౌస్‌కు కాలు విరగడంతో పాటుతీవ్రగాయాల య్యాయి. ప్రమాదాన్నిగమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి గౌస్‌ను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీసులకు, మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని రక్తపు మడుగులో పడి ఉన్న మృతదేహాలను చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి రోదనలు అక్కడున్న ప్రతి ఒక్కరినీ కలచివేశాయి. ఈప్రమాదంతోపాపన్న పేటలోవిషాదఛాయలుఅలుముకున్నాయి. కష్టపడి జీవనోపాధి సాగిస్తున్న ఇద్దరు వ్యక్తులుఒక్కసారిగా మృతి చెందడంతో గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. స్థానికులుమృతు లకునివాళు లర్పిస్తూవారికుటుంబాలకుప్రభుత్వం తగిన ఆర్థికసహాయంఅంది ంచాలనికోరారు. పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని లారీకోసంగాలింపుచర్యలుచేపట్టినట్లు సమాచారం.

# మహిళపై అత్యాచారం చేసిన కామాంధుడికి జీవిత ఖైదు

**- కఠిన తీర్పుతో న్యాయస్థానం హెచ్చరిక**
**- నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.37 వేల జరిమానా**
**- పటిష్టమైన సాక్ష్యాధారాలతో దోషిగా నిరూపించిన పోలీసులు**
**- మహిళల భద్రత విషయంలో రాజీ లేదన్న సీపీ రష్మీ పెరుమాళ్**

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జులై 17 (తెలంగాణ పత్రిక):

మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి న్యాయస్థానం జీవిత ఖైదు విధిస్తూ కఠిన తీర్పు వెలువరించింది. సిద్దిపేట జిల్లా బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో నిందితుడు జంగంపల్లి సంతోష్ (33)ను దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం జీవిత ఖైదు జైలు శిక్షతో పాటు రూ.37 వేల జరిమానా విధించింది. ఈ మేరకు న్యాయమూర్తి వై. జయప్రసాద్ తీర్పు వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం 2022 మార్చి 22న బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో మహిళపై అత్యాచారానికి సంబంధించిన కేసు నమోదు అయింది. కేసు నమోదైన వెంటనే అప్పటి సిద్దిపేట రూరల్ సీఐ వి.జానకిరామ్ రెడ్డి సమగ్ర దర్యాప్తు చేపట్టి, నిందితుడిపై పటిష్టమైన సాక్ష్యాధారాలను సేకరించారు. అనంతరం పూర్తి స్థాయి ఛార్జిషీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు. కేసు విచారణ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మరాములు సమర్థవంతమైన వాదనలు వినిపించారు. సీఐ విద్యాసాగర్, ప్రస్తుత ఎస్సై టి.తిరుపతి, లైజనింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సీడీఓ రవి, భరోసా లీగల్ అధికారి సౌమ్యలు సమన్వయంతో విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, నిందితుడికి శిక్ష పడేలా కీలక పాత్ర పోషించారు. దసాక్షుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలు, ఇతర సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.37 వేల జరిమానా విధించింది. ఈ తీర్పు మహిళలపై నేరాలకు పాల్పడే వారికి గట్టి హెచ్చరికగా నిలుస్తుందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ కేసులో కృషి చేసిన దర్యాప్తు అధికారులు, పోలీసు సిబ్బంది, న్యాయవాదులను సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ



పెరుమాళ్ ప్రత్యేకంగా అభినందించారు. మహిళల భద్రతకు సిద్దిపేట కమిషనరేట్ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, మహిళలపై నేరాలకు పాల్పడే వారికి చట్టం ముందు తప్పించుకునే అవకాశం లేదని ఆమె స్పష్టం చేశారు. "మహిళలపై నేరాలకు పాల్పడితే చట్టం తన పని తాను చేస్తుంది" అనే సందేశాన్ని ఈ తీర్పు మరోసారి సమాజానికి చాటి చెప్పింది.

## నీటిబొట్టును ఒడిచి పట్టి వాడుకోవాలి

**-మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ**



ఖమ్మం జిల్లా ప్రతినిధి: జులై 18 తెలంగాణ పత్రిక

వైరా మున్సిపాలిటీ ప్రజలు ప్రతి నీటిబొట్టుని ఒడిసి పట్టుకొని పొదుపుగా వాడుకోవాలని, తద్వారా నీటి ఎద్దడిని నివారించాలని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో ఒకటో వార్డు బీసీ కాలనీలో నిర్వహించిన జెల్ చంచాయ్ జన్ భాగీదారి (జె ఎస్ జె బి) 3.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర జల వనరుల శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నీటి ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరు నీటిని అవసరం మేరకే వాడుకోవాలని కుళాయిలు ఓపెన్ గా ఉంచి నీటిని వృధాగా పోనివ్వకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని భూగర్భ జలాల్లో ఓటర్ వూటలను పెంచాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని, చెట్లు పెరగటం వల్ల వర్షాలు పడతాయని పర్యావరణాన్ని కాపాడటం ద్వారా ప్రకృతి సానుకూలంగా స్పందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్ మున్సిపల్ మేనేజర్ సుధాకర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు గుర్తింపు మహానంది అవార్డు



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జులై 17

జన సాహితీ అకాడమీ జై తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ అవార్డు కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన ఎంఆర్పిఎస్ నాయకుడు మురళి ఉద్యమంలో తనదైన శైలిలో సమాజంలో ఉన్న అన్ని వర్గాల సమస్యలపై పోరాడుతూ కలంతో గళం విప్పాలని విజన్ ఆంధ్ర రిపోర్టర్గా సమాజంలో జరుగుతున్న అవినీతిపై పోరాడుతూ ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు అండగా నిలబడి ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తలు సేకరించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటాడని హైదరాబాద్ నగరంలోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తేదీ 14న తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య చేతుల మీదుగా మహానంది అవార్డు అందుకోవడం జరిగింది అని అన్నారు అనంతరం పత్రిక విలేకరులకు సమావేశం ఏర్పాటు చేసి అవార్డు ఇచ్చినందుకు మరింత గౌరవం పెరిగిందని ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తానని మా సేవను గుర్తించి నాకు అవార్డు అందించిన సంస్థ అధినేత డాక్టర్ పాముల రమణ తెలంగాణ తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య గారికి అదేవిధంగా జై భీమ్ టీవీ ఫౌండర్ బర్గెల శివ కుమార్ గార్లకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

## సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్రీహరి రావు

నిర్మల్ జిల్లా ప్రతినిధి జులై 17 (తెలంగాణ పత్రిక)



లక్ష్మణచాంద మండలం కనకాపూర్, రాచపూర్, లక్ష్మంచాందా, మునిపెల్లి గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు శుక్రవారం పరిశీలించారు. బూత్ స్థాయిలో జరుగుతున్న నమోదు, సవరణ, మార్పులు, చేర్పుల ప్రక్రియను పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. బీఎల్ఓలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియను నూటికి నూరు శాతం పూర్తిచేసిన రాచాపూర్ బిఎల్ఓ లను మరియు బిఎల్ ఏ లను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే అర్హులైన వారు తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడంతో పాటు, వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే సకాలంలో సవరించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కొండు నరేష్ రెడ్డి, వయసు ఏఎంసీ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, అబ్బడి ప్రతాపరెడ్డి, రాచాపూర్ సర్పంచ్ మహేష్, ఎంబడి రాకేష్, గాజుల రవికుమార్, కొట్ట శేఖర్, గంగాధర్ గౌడ్, నారాయణ, గుర్రం లింగారెడ్డి, చింతకింది శేఖర్ రెడ్డి, నల్ల రాజశేఖర్ రెడ్డి, రాజారెడ్డి, గుర్రాల దేవేందర్ రెడ్డి, పార్పెల్లి నర్సారెడ్డి, సమ్మెట రవి, తదితరులు పాల్గొన్నారు

# చందంపేటలో డ్రై డే ఫ్రైడే



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జులై 17

చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామంలో శుక్రవారం డ్రైడే--ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్, పాలకవర్గం సభ్యులు ఆశా కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వారానికి ఒకసారి ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింలు, వార్డు సభ్యులు రామకృష్ణ,ఆశా వర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలవైపు రైతులు మొగ్గు చూపాలి

-ఆళ్లపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి కుమార్ రాజా




ఆళ్లపల్లి జూలై 17 తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని రామాంజగూడెం,రాయపాడు గ్రామాల్లో వాతావరణ పరిస్థితులకు ఆధారంగా ఆరుతడీ పంటల వైపు మొగ్గుచూపాలని రైతులకు అవగాహన కార్యక్రమం.సహాయ వ్యవసాయ సంచాలకులు మణుగూరు తాతారావు మాట్లాడుతూ రైతు పంటల మార్పిడి చేసుకోవాలని వరికి ప్రత్యామ్నాయంగా అపరాల పంటలు పెసర్లు,మినుములు, బొబ్బర్లు,ఆముదం,జనుము,సజ్జ,జొన్న,వంటి పంటలు వేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించి తెలిపారు. ఆళ్లపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి కుమార్ రాజా మాట్లాడుతూ మొక్కజొన్న పంటలకు వర్షాబావ పరిస్థితులు తట్టుకునేందుకు వారానికి ఒకసారి నానో యూరియా లేదా నానో డీఏప19:19:19 లు ఫ్రై చేసుకోవాల్సిందిగా రైతులకు తెలిపారు ఈ కార్యక్రమంలో, వ్యవసాయ విస్తరణ అధికారి సరిత రామంజగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ చంద్రశేఖర్, రామాంజగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పాపయ్య,సేంద్రీయ వ్యవసాయ రైతు పాపారావు,తదితరులు పాల్గొన్నారు.

## రానున్న గోదావరి నది పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలి

-ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఆన్ లైన్ వేగంగా పూర్తి చేయాలి:
-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూలై 17 )తెలంగాణ పత్రిక)



రానున్న గోదావరి నది పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, శుక్రవారం ఖానాపూర్ మండలంలో పర్యటించారు. గోదావరి నది పుష్కర ఘాట్లను పరిశీలించారు. పట్టణంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్ తీరును చూశారు. ముందుగా ఖానాపూర్ పట్టణంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ సరళిని చూశారు. తప్పనిసరిగా గడువులోగా ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. మొత్తం ఓటర్ల సంఖ్య, ఇప్పటి వరకు తిరిగి తీసుకున్న ఫారములు, పూర్తిచేసిన ఆన్ లైన్ వివరాలు అధికారులను అడిగారు. బిఎల్ఓ యాప్ ను పరిశీలించారు. ప్రక్రియను మొత్తం పారదర్శకంగా చేయాలని అన్నారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని చెప్పారు. బూత్ లెవెల్ అధికారులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో ఓటర్లకు ఫారములు నింపుటలో సహకారం అందించాలని చెప్పారు. అనంతరం గోదావరి నది పుష్కర ఘాట్లను పరిశీలించారు. గోదావరి నది పుష్కరాల నిర్వహణకు ఇప్పటినుంచే తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు పుష్కరఘాట్లకు చేరుకునే విధంగా తగిన రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు. పుష్కర ఘాట్లను భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు వీలుగా సిద్ధం చేయాలని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రాధా రాథోడ్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ సోయబ్ హుస్సేన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 15వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపుపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 17, తెలంగాణ పత్రిక

కేంద్ర ప్రభుత్వం గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం విడుదల చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను విద్యుత్ బిల్లులు, సిబ్బంది జీతభత్యాలకు మళ్లించడం నిబంధనలకు విరుద్ధమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే కేంద్రానికి నివేదించి, అవసరమైతే 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేసే అంశాన్ని పరిశీలిస్తామని హెచ్చరించారు.సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా ఆయన అమృత్--2 (ఆవీ=ఖు-2) పథకం కింద సుమారు రూ.105 కోట్ల వ్యయంతో చేపట్టనున్న కార్గిల్ చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేశ్ బి. గీతే, పలువురు ఉన్నతాధికారులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కార్గిల్ యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించిన బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ, అభివృద్ధి కోసం కేంద్రం విడుదల చేస్తున్న నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం దురదృష్టకరమని అన్నారు. గ్రామ



పంచాయతీల అభివృద్ధికి కేటాయించిన నిధులను విద్యుత్ బిల్లులు, జీతభత్యాలకు వినియోగించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధానాన్ని కొనసాగిస్తే కేంద్రానికి లేఖ రాసి, అవసరమైతే 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేసే అవకాశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. సర్పంచులపై ఒత్తిడి తీసుకువచ్చి నిధులను మళ్లించడం సమంజసం కాదని విమర్శించారు. అమృత్--2 పథకం కింద చేపడుతున్న కార్గిల్ చెరువు అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. గడువులోగా పనులు పూర్తికాకపోతే కేంద్ర నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన అమృత్ (AMRUT) పథకం ద్వారా



దేశవ్యాప్తంగా పట్టణాల్లో తాగునీరు, మురుగునీటి పారుదల, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో అమృత్--1, అమృత్--2 పథకాల కింద వేల కోట్ల రూపాయలు విడుదల చేశామని, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పలు మున్సిపాలిటీలకు కూడా వందల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు.తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న అనేక అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతోనే సాగుతున్నాయని పేర్కొన్న బండి సంజయ్, రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు తగిన నిధులు విడుదల చేయడం లేదని ఆరోపించారు. అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను అదే లక్ష్యానికి వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

ఈ కార్యక్రమంలో నాయకులు యస్ నాగేశ్వరావు మాట్లాడుతూ.... మనదేశంలో మూడు సంవత్సరాలుగా నీట్ నిర్వహణ పాలకవర్గాలు నిర్లక్ష్యం కారణంగా పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. విద్యార్థుల తరఫున 20 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న కళ్ళుండి చూడలేని చెవులు ఉండి వినలేని ఈ దేశం గుడ్డిపాలనలో ఇంతటి క్రూరత్వాన్ని చూడలేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఓటర్ల పైన కేంద్ర ప్రభుత్వం తప్పులు చేసిందని చాలామంది ఓట్లు తొలగించే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. దేశంలోని మేధావులు దేశం ప్రమాదంలో ఉందని చెబుతున్నారు. ముఖ్యంగా హిందూ మతం, దేశ రాజ్యాంగం, పరీక్షల నిర్వహణ ప్రమాదంలో ఉందని అన్నారు. శనివారం నీట్ విద్యార్థులకు సంఘీభావంగా పట్టణంలోని వైద్యుల విద్యావేత్తలు విద్యార్థుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగిలి శ్రీను, పుష్ప పందు, యస్ పవన్, జీవన్, కృష్ణమూర్తి, బొడ్డు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో బయటపడ్డ మరో బంగారు గని.. రామగిరి గోల్డ్ మైన్స్ పునరుద్ధరణకు సర్కార్ సన్నద్ధం..!

ఆంధ్రప్రదేశ్ స్వరాంధ్రగా మారుతోంది. మరో బంగారు గని వెలుగులోకి వచ్చింది. రాయలసీమ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద స్వర్ణ హబ్‌గా మార్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇప్పటికే కర్నూలు జిల్లా జొన్నగిరిలో భారతదేశపు మొట్టమొదటి భారీ ప్రైవేట్ బంగారు గనిలో ఉత్పత్తి ప్రారంభమైంది. తాజాగా చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో బంగారు నిక్షేపాల అన్వేషణ, వేలం ప్రక్రియ వేగవంతం చేసింది.ఆంధ్రప్రదేశ్ స్వరాంధ్రగా మారుతోంది. మరో బంగారు గని వెలుగులోకి వచ్చింది. రాయలసీమ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద స్వర్ణ హబ్‌గా మార్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇప్పటికే కర్నూలు జిల్లా జొన్నగిరిలో భారతదేశపు మొట్టమొదటి భారీ ప్రైవేట్ బంగారు గనిలో ఉత్పత్తి ప్రారంభమైంది. తాజాగా చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో బంగారు నిక్షేపాల అన్వేషణ, వేలం ప్రక్రియ వేగవంతం



చేసింది.ఈ క్రమంలోనే శ్రీ సత్యసాయి జిల్లాలోని చారిత్రాత్మక రామగిరి గోల్డ్ మైన్స్ (బంగారు గనులు) పునఃప్రారంభానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి బుధవారం రామగిరి గోల్డ్ మైన్స్ పరిధిలోని ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కర్నూలు జిల్లా స్వర్ణగిరి తరహాలోనే రామగిరి గోల్డ్ మైన్స్‌ను కూడా అత్యాధునిక సాంకేతికతతో త్వరలోనే తిరిగి ప్రారంభిస్తామని మంత్రి ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు. గనుల పరిశీలన అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన ఖనిజ సంపద ఉందని, వాటిని సద్వినియోగం చేసుకొని రాష్ట్రానికి ఆదాయం తేవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. “కర్నూలు జిల్లా జొన్నగిరి మైనింగ్‌లో ఒక టన్ను మట్టిని ప్రాసెస్ చేస్తే ఒక గ్రాము బంగారం వస్తోంది. కానీ శాస్త్రవేత్తల అంచనా ప్రకారం రామగిరి గోల్డ్ మైన్స్‌లో టన్ను మట్టికి ఏకంగా 4 గ్రాముల బంగారం లభించే అవకాశం ఉంది. 416 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ గనులపై ఇప్పటికే సర్వేలు పూర్తయ్యాయి. త్వరలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో టెండర్లు పిలిచి మైనింగ్ పనులు ప్రారంభిస్తాం” అని మంత్రి స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లా చిగురుగుంటతో పాటు రాష్ట్రంలో మరో మూడు ప్రాంతాల్లో బంగారు నిక్షేపాలను గుర్తించినట్లు ఆయన వెల్లడించారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పాపన్నపేట, జూలై 17:(తెలంగాణ పత్రిక)

మనస్థాపంతో ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని అర్కెల గ్రామంలో శుక్రవారం జరిగింది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన చిట్యాల ఉదయ్ కుమార్(23) కూలీ పనులు చేసుకుంటూ హైదరాబాద్ లో ఉంటున్నారు.అక్కడ ఉన్న సమయంలో పటాన్ చెరు మండలం ఇంద్రేశం గ్రామానికి చెందిన రాధను ప్రేమ వివాహం చేసుకున్నాడు.గత కొన్ని నెలలుగా దంపతుల మధ్య గొడవ జరగడంతో భార్య తన



పుట్టింటికి వెళ్ళిపోయింది.దీంతో అప్పటి నుంచి అతను గ్రామానికి వచ్చి ఇక్కడే ఉంటున్నాడు.ఈనెల 15న భార్యను కాపురానికి రమ్మని పిలవడానికి వెళ్లగా ఆమె కాపురానికి రాను అని నిరాకరించింది.ఈ క్రమంలో మనస్తాపం చెందిన ఉదయ్ కుమార్ గురువారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.శుక్రవారం ఉదయం గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తల్లి సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143